# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 29 నవంబర్2024

Digital Edition


## ఎన్నో దశాబ్దాల తర్వాత

### పార్లమెంట్ లో ముగ్గురు గాంధీలు.





ప్రజా గొంతుక డెస్క్ నెహ్రూ- గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు ఇప్పుడు పార్లమెంట్ లో ఉండనున్నారు. దశాబ్దాల తర్వాత తొలిసారిగా ముగ్గురు గాంధీలు పార్లమెంటులో ఉండనున్నారు.కేరళలోని వాయనాడ్ నుంచి లోక్‌సభ ఉపఎన్నికల్లో విజయం సాధించి తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన కాంగ్రెస్ అధినేత్రి ప్రియాంక గాంధీ పార్లమెంటు సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దశాబ్దాల తర్వాత నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు సోనియా, రాహుల్, ప్రియాంక కలిసి సభకు హాజరుకావడం ఇదే తొలిసారి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన విజయం కంటే ప్రియాంక భారీ విజయం సాధించింది. 2024 ఎన్నికలలో వాయనాడ్, రాయ్ బరేలీ రెండింటి నుండి గెలిచినప్పటికీ, రాహుల్ గాంధీ తన రాయ్ బరేలీ స్థానాన్ని నిలబెట్టుకోవాలని నిర్ణయించుకోవడంతో ఉప ఎన్నిక జరిగింది. ప్రియాంక విజయంతో, పార్లమెంటులో నెహ్రూ-గాంధీ కుటుంబానికి బలం మరింత పెరిగింది. సోనియా గాంధీ పెద్దల సభలో ఉండగా.. అన్నాచెల్లెళ్లు రాహుల్, ప్రియాంక లోక్ సభలో కూర్చోనున్నారు. ముగ్గురూ కలిసి సభలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు.



## మేము పనిచేసే ఉంటే నీకు చిప్పకూడే

ప్రజా గొంతుక డెస్క్ మోడీమీ కమలం నేతలు, కాంగ్రెస్ నేతలు కలిసిపోయి మరి కలిసికట్టుగా పనిచేస్తున్నారు అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదిక గా చేసిన పోస్టింగ్ పై బీజేపీ ఎంపీ రఘునాథరావు తీవ్రంగా స్పందించారు.మేరకు కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. కలిసికట్టుగా మేము కాంగ్రెస్ పార్టీతో పనిచేసి ఉంటే , ఈ రోజు నువ్వు ట్వీట్లు పెట్టకుండా చర్లపల్లి జైల్లో చిప్పకూడు తిని ఉండేవాడివని బిజెపి ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు .పనికిమాలిన స్టేట్మెంట్లు చూస్తుంటే నువ్వు కోల్పోయింది అధికారం మాత్రమే కాదని, మెదడు కూడా కోల్పోయామని స్పష్టం అవుతోందని రఘునందన్ రావు విమర్శించారు. కాంగ్రెస్, బిజెపికలిసి పనిచేస్తే కేటీఆర్ ఈ పాటికే జైలు పాలు అయ్యేవాడని , గత పది ఏళ్లు అధికారంలో ఉండి, అన్ని శాఖల్లో వేలు పెట్టి , తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, విద్యావ్యవస్థను , వైద్య వ్యవస్థను కేటీఆర్ చిన్నాభిన్నం చేశారని రఘునందన్ రావు విమర్శించారు. నీలాంటి వాళ్ళ దగ్గర రాజకీయాలు ఎలా చేయాలో , ఎప్పుడు చేయాలో నేర్చుకునే దౌర్భాగ్యం మాకు పట్టలేదని అన్నారు.నీకు రాజకీయాలు ఎలా చేయాలో, ప్రజల సమస్యలు ఎలా నెరవేర్చాలో తెలిసి ఉంటే ఈరోజు అధికారం కోల్పోయి ఉండేవాడివి కాదు .నిన్ను నమ్మి పార్టీ బాధ్యతలు అప్పగించిన మీ నాయన ఈరోజు ప్రజలకు ముఖం చూపించలేక ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యిండు. నీ పనికిమాలిన స్టేట్మెంట్లు చూస్తుంటే నువ్వు కోల్పోయింది అధికారం మాత్రమే కాదు, మెదడు కూడా కోల్పోయామని స్పష్టం అవుతోంది అంటూ రఘునందన్ రావు విమర్శలు చేశారు.

## టీడీపీ కి గవర్నర్ పదవి




ప్రజా గొంతుక డెస్క్ ఎన్డీఏ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న టిడిపికి ఊహించిన దానికంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు కేంద్ర బీజేపీ పెద్దలు ఇప్పటికే ఏపీకి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులు , నిధుల విషయంలో సానుకూలంగా స్పందిస్తూ వస్తున్నారు.టిడిపి కి కేంద్ర మంత్రి పదవులు లభించాయి ఇక అన్ని విషయాలలోను తాము సానుకూలమే అన్నట్లుగా బిజెపి పెద్దలు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా పోలవరం, అమరావతి విషయంలో కేంద్రం సహకారం బాగానే లభిస్తోంది. ఇంకా అనేక విషయాల్లో సానుకూలంగా ఉంటుంది. టిడిపి కి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది.ఇదిలా ఉంటే .. తాజాగా బిజెపి ముఖ్య నాయకత్వం నుంచి గవర్నర్ పదవి టిడిపికి ఆఫర్ వచ్చినట్లు సమాచారం. గవర్నర్ పదవిని చంద్రబాబు సూచించిన వారికి కేటాయించేందుకు కేంద్ర బిజెపి పెద్దలు సానుకూలంగా ఉన్నారట.రేసులో ముగ్గురు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. చంద్రబాబు దృష్టిలో ఉన్న సీనియర్ నేతలు పూసపాటి అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు మరో సీనియర్ నేత వర్ల రామయ్య పేర్లు వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురిలో ఒకరి పేరును ఫైనల్ చేసే అవకాశం ఉంది అశోక్ గజపతిరాజు, యనమాల రామకృష్ణుడు ముందు నుంచి టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. చంద్రబాబుకు అన్ని విషయాల్లోనూ అండదండలు అందిస్తూ వచ్చారు.అశోక్ గజపతిరాజు కేంద్రంలోనూ టిడిపి తరఫున మంత్రిగా పనిచేశారు.దీంతో ఇప్పుడు ఈ ముగ్గురు నేతల పేర్లను పరిశీలిస్తున్నారట. వీరిలో ఒకరి పేరు ఫైనల్ చేసే అవకాశం కనిపిస్తోంది. సామాజిక వర్గాల దృష్ట్యా , బీసీ లేదా ఎస్సీ సమాజిక వర్గాలకు గవర్నర్ పదవి విషయంలో ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉండడంతో, యనమల లేదా వర్లకు అవకాశం దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. అయితే అశోక్ గజపతిరాజు అందరికీ ఆమోదయ యోగ్యమైన నేత కావడంతో, ఆయన పేరు గట్టిగానే వినిపిస్తుంది . ఈ విషయంలో చంద్రబాబు నిర్ణయం ఏ విధంగా ఉంటుందనేది తేలాల్సి ఉంది



## కలెక్టర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అంటారా?'

ప్రజా గొంతుక డెస్క్ సిరిసిల్ల పర్యటనలో కలెక్టర్‌పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'సన్నాసి ఒకడు కలెక్టర్ వచ్చాడు. కాంగ్రెస్ కార్యకర్త ఒకరు వచ్చి కలెక్టర్ రూపంలో కూర్చున్నాడు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగా పని చేస్తున్న వారిని వడ్డీతో సహా చెల్లించుకుంటా' అని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కలెక్టర్‌పై మాజీ మంత్రి కె తారక రామారావు చేసిన అవమానకరమైన, నిరాధార ఆరోపణలను తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. సివిల్ సర్వీస్ అధికారిపై చేసిన విమర్శలు ఆయన నిష్పక్షపాతం, విశ్వసనీయతను ప్రశ్నించేలా ఉన్నాయని అధికారుల సంఘం పేర్కొంది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పాలన విధానాలు, రాజ్యాంగ నిబద్ధత ఆధారంగా విధులు నిర్వర్తించే బాధ్యతలకు విరుద్ధంగా ఉన్నాయని తప్పుబట్టింది.ప్రజాసేవలో అధికారి విధులను నిష్పక్షపాతంగా.. న్యాయబద్ధంగా.. ఎటువంటి భయాందోళనలు లేకుండా నిర్వహించాల్సి ఉంటుంది. ఊహించని ఇటువంటి నిరాధార ఆరోపణలు బాధ్యతారాహిత్యమైనవిగా, ప్రజాస్వామ్య వ్యవస్థలపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి' అని ఐపీఎస్‌ల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు తమ పూర్తి సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం వెల్లడించింది. సివిల్ సర్వీసు అధికారుల గౌరవం, స్వతంత్రత, నిష్పక్షపాతాన్ని కాపాడటానికి తాము అండగా నిలబడతామని స్పష్టం చేసింది. కలెక్టర్ విధి నిర్వహణ సామర్థ్యాన్ని దెబ్బతీయడంతో పాటు, పాలన పట్ల ప్రజల నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తాయని కేటీఆర్‌కు గుర్తు చేసింది. నిరాధార ఆరోపణలను వెంటనే నిలిపివేయాలని కేటీఆర్‌కు తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం విజ్ఞప్తి చేసింది. వ్యవస్థల గౌరవాన్ని.. రాజ్యాంగం ద్వారా కల్పించిన న్యాయబద్ధతను గౌరవించేలా వ్యవహరించాలని పేర్కొంది.

## తిరోగమనం వైపు ఏపీ

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రం తిరోగమనంలో ఉంది.. గత ఐదేళ్లు విప్లవాత్మక అడుగులు పడ్డాయి.. ఇప్పుడు ఆ విప్లవాత్మక అడుగులు అన్నీ వెనక్కి పడుతున్న బాధాకరమైన పరిస్థితి ఉంది అంటూ ధ్వజమెత్తారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన.. రెడ్ బుక్ పరిపాలనలో రాజ్యాంగం తూట్లు పొడుస్తున్నారు.. రాష్ట్రంలో లిక్కర్ స్కామ్‌లు, సాండ్ స్కామ్‌లు కనపడుతున్నాయి.. పేకాట క్లబ్‌లు, మాఫీయా వ్యవహారం నడుస్తోంది.. ఏ పని చేయాలన్నా, పరిశ్రమలు పెట్టాలన్నా చంద్రబాబుకి, ఎమ్మెల్యేకు ఇంతా అని ముట్ట చెప్పాల్సిన పరిస్థితి ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు.. పాదయాత్రలో నేను గుర్తించిన ప్రతి సమస్యకు పరిష్కారం ఇచ్చే ప్రయత్నం చేశాను.. డి బి టి ద్వారా లంచాలు లేకుండా సంక్షేమం అందించాం.. అవినీతికి తావులేకుండా సచివాలయాల ద్వారా అన్ని సేవలు ప్రజలకు అందించాం.. 2.73 లక్షల కోట్లు డి బి టి ద్వారా అవినీతి, వివక్ష లేకుండా మేం ఇచ్చామని గుర్తుచేసుకున్నారు జగన్..అయితే, మళ్లీ ఇప్పుడు జన్మభూమి కమిటీలు, టీడీపీ నేతల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. విద్య, వైద్య శాఖలో అనేక మార్పులు వైసీపీ హయంలో వచ్చాయి.. ఇప్పుడు అన్నీ వ్యవస్థలు తిరోగమనంలో ఉన్నాయని విమర్శించారు.. ధాన్యం కొనుగోలు చేయాల్సిన సమయంలో చేయటం లేదన్న ఆయన.. రైతుల నుంచి దళారీలు ధాన్యం కొంటున్నారు.. 3 క్వార్టర్స్ పూర్తయినా విద్యా దీవెన బకాయిలు చెల్లించటం లేదు.. కళాశాలలో చదవాల్సిన విద్యార్థులు పొలాల్లో తల్లిదండ్రులతో ఉంటున్నారని మండిపడ్డారు.. వాలంటీర్లను మోసం చేశారు.. ఎన్నికల సమయంలో 10 వేలు ఇస్తామని గెలిచాక పక్కన పెట్టేశారని దుయ్యబట్టారు.. సంపద సృష్టి అంటే రాష్ట్రానికి ఉన్న ఆదాయం పెంచే విధానం.. వైసీపీ హయంలో ఇది జరిగింది.. 3 పోర్టులను ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాం అన్నారు.. కానీ, ఇప్పుడు రాష్ట్రం తిరోగమనం వైపు ప్రయాణం చేస్తోందంటూ ఆరోపించారు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..



## సామాజిక తత్వవేత్త,ఉద్యమకారుడు,సంఘసేవకుడు మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు మహాత్మా జ్యోతిబా పూలే గారి 134వ వర్ధంతి వేడుకలు ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు %ఖఖణూ% చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గారితో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప నాయకుడు పూలే అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రగతి భవన్ పేరు మర్చి మహాత్మా జ్యోతబా పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసి పూలే గారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కమలాపూర్ %ూవీజ% చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్,కార్పొరేటర్ మామిండ్ల రాజు, %చీూఖ×% జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్, జిల్లా %ూదీజ% సెల్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, వైస్ చైర్మన్ గజ్జి సాగర్,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లహరి, సీనియర్ నాయకులు బొంత సారంగం,శ్రీకర్,కవిత డివిజన్ అధ్యక్షులు పల్లపు రమేష్,కుమార్ యాదవ్,శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఎన్నిక

అధ్యక్షులుగా బాలగోని హనుమంతు గౌడ్.
వలిగొండ నవంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్టుల కమిటీని గురువారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.గౌరవ అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ గౌడ్ (తెలుగు ప్రభ), అధ్యక్షులుగా బాలగోని హనుమంత్ (కిరణాలు), ఉపాధ్యక్షులుగా రెబ్బ కుమార్ స్వామి (కే టివి),ప్రధాన కార్యదర్శిగా బల్గూరి వెంకటరెడ్డి(తరంగాలు)కార్యదర్శిగా దేశపాక కృష్ణ స్వామి,(ప్రజా గళం) కోశాధికారిగా మార్క భగవంత (ఆదాబ్ హైదరాబాద్), మీడియా ప్రతినిధిగా సంగిశెట్టి క్రిస్టోఫర్ (ప్రజా గొంతుక), సభ్యులుగా బొడిగే సుదర్శన్,సౌటవెంకటేశం (తెలంగాణ ధూంధాం), దంతూరి లక్ష్మయ్య (తెలంగాణ గళం), నీలం నరేందర్ (నిఘా),కూచిమల్ల నగేష్ (నిజం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని,తన మన బేధం లేకుండా న్యాయం కోసం ధర్మం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు మాట్లాడటం జరిగింది. ఎన్నికైనసభ్యులందరికీ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చలికాలం!.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చలికాలం!

చలి సూర్యున్ని నిద్రలేపి..పొగ మంచు అనే దుప్పటిని తీసి...కనులు తెరిచిన సూర్య కిరణాలు..ప్రతి జీవ జాతిని చూసి..సంబర పడుతూ..విచ్చుకునే పువ్వు చిరునవ్వుతో ప్రకృతిని పలకరిస్తూ..సేదతీరిన ఆకు చమట చుక్కలాంటి మంచు బిందువును వదులుతూ..నోరు ఆరిన పిచ్చుక ఆ నీటి బిందువును పట్టుకొని..దాహం తీరిన పిచ్చుక స్వతంత్రమైన రెక్కలతో చక్కర్లు కొడుతూ వెలుగును చూపెడుతుంది... వనుకుతూ నిప్పు అనే స్నేహితునితో ముచ్చట్లు పెట్టిన మానవుడు.. నిద్ర లేపిన చలిని ఊహించుకుంటూ..తన కర్తవ్యాన్ని ఊహించుకొని ముందుకు సాగిపోతుంటాడు..ఎన్నో విద్యలను పాఠాలను బోధించిన చలికాలం గురువుగా మనల్ని అతి తొందరగా వీడి వెళుతుంది...మీ తంగెళ్ళపల్లి శంకరాచారి( కవి, రచయిత )

## చలో మెదక్ నేడే దీక్షా దివాస్ కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 28 :



మెదక్ జిల్లా.శివంపేట మండల భారత రాష్ట్ర సమితి నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ పెద్దలకు నమస్కారం మన పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు మన నాయకురాలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మరియు మెదక్ జిల్లా భారత రాష్ట్రసమితి పార్టీ అధ్యక్షురాలు శ్రీ పద్మాదేవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు మెదక్ రామదాసు చౌరస్తాలో జరిగే కెసిఆర్ దీక్ష దివస్ కార్యక్రమానికి మన మండలం నుంచినాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు వెళ్లాల్సి ఉంటుంది. కావున దయచేసి మీరు ఉదయం 8:30 గంటల వరకు చిన్నగొట్టుకున్న చౌరస్తా వద్దకు రావాలి. అక్కడి నుంచి ర్యాలీగా మనం మెదక్ చేరుకోవాలి మీరు మీ విలువైన సమయాన్ని కేటాయించి రాగలరని ప్రార్థన ఇట్లు మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్.

## మృతుల కుటుంబాలకు పరామర్శించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఐనవోలు మండల పరిధిలోని కొండపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి వెంకటేశ్వర్లు గారు అనారోగ్యంతో మరణించడంతో నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అనంతరం అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ (%=ూ×%) వరంగంటి మాధవరెడ్డి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన కట్కూరి సరోజన మరియు మాచర్ల బాలరాజు గౌడ్ గార్ల ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే నాగరాజు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల సుమన్, సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, పోలేపల్లి బుచ్చిరెడ్డి, పోలేపల్లి శంకర్ రెడ్డి, మండల గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన:

డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి స్టేట్ కోఆర్డినేటర్, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు.
ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరుమండలం గుమ్మడం గ్రామానికి చెందిన బోయ కే బాలమ్మ వృద్యాపరిత్య చనిపోయిన విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువనేత డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి గారు వారి దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం చేసి బాలమ్మ గారి మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బి.హరికుమార్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి కురుమయ్య మల్లికార్జున్ శాంతయ్య ఆంజనేయులు విష్ణుకుమార్ కండక్టర్,గొల్ల చెన్నయ్య కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ కు శుభాకాంక్షలు తెల్పిన కుడా చైర్మన్

హనుమకొండ జిల్లా గ్రంధాలయం సంస్థ నూతన చైర్మన్ గా నియమితులైన మొహమ్మద్ అజీజ్ ఖాన్ గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి ముఖ్య అతిధిగా హాజరైన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన ఛైర్మన్ గా హనుమకొండ కు చెందిన శ్రీ మొహమ్మద్ అజీజ్ ఖాన్ గారు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగింది. అజీజ్ ఖాన్ గారు మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల పురోభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన అజీజ్ ఖాన్ గారికి శాలువలతో సన్మానించిన అనంతరం కుడా ఛైర్మన్ గారు మాట్లాడుతూ అందరికీ ఉపయోగపడేలా గ్రంథాలయాలు ఉండాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నిర్ణయం అని, గ్రంథాలయాలలో పోటీ పరీక్షల కు సిద్ధం అయ్యే వారికి అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా ఏ పుస్తకం కావాలన్నా అందుబాటులా ఉండే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి.

నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హేఫిజ్ మోల్ సాబ్.
ప్రజాగొంతుకన్యూస్ (మెదక్ ప్రతినిధి)



జ్యోతి రావు గారి వర్ధంతి సందర్బంగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలె గారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,ఈ సందర్బంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ మాట్లాడుతూ జ్యోతి రావు పూలె గారు బడుగు బలహీన వర్గాల అభ్యునతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడాని , సామజిక సంస్కర్త, మహిళ విద్యభివృద్ధి కి మార్గ దర్శిగా నిలిచిన నిత్య స్ఫూర్తి అని కొనియాడారు, ఆ మహనీయుడి ఆశయాలు లను కోన సాగించాలని కోరారు, ఈ కార్యక్రమం లొ మాజీ కౌన్సిలర్ లు మంగ మోహన్ గౌడ్, మేకల రవి మాజీ సర్పంచ్ శ్రీకాంత్ దేవులా నాయక్ ముజీబ్ గాడి రమేష్ నాని తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ ఎస్సై నీ మర్యాదపూర్వకంగా కలిసిన టీ.జే.ఎం.యు జిల్లా నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఈరోజు కొత్తగా చార్జ్ తీసుకున్న సుజాతనగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పుల రమేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గొన జిల్లా ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్ మరియు కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు సతీష్ మహేష్ తదితర రిపోర్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమ దేవి మాట్లాడుతూ సమాజంలో మీడియా పాత్ర చాలా గొప్పదని సమాజానికి ఉపయోగపడే విధంగా మీడియా ఏ సమస్య అయినా నా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తం ..




కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేపి.వివేకానంద్ మంజూరు చేయించిన దాదాపు 23 లక్షల రూపాయల విలువగల 61 మంది "సీఎం సహాయనిధి" లబ్ధిదారులకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన సీఎం సహాయనిధి చెక్కులను గురువారం పంపిణీ చేసారు.నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరిష్, నిజాంపేట్ కార్పొరేటర్ గాజుల సుజాత, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య,అడ్వకేట్ కమలాకర్, కిషోర్ చారి, ఇస్మాయిల్, మహేష్, వెంకటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డి.హెచ్.పి.ఎస్ 2వ జాతీయ మహాసభలను విజయవంతం చేద్దాం




కరపత్రాలు విడుదల చేసిన జిల్లా కార్యదర్శి దేవి పోచన్న
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ గురువారం సిపిఐ కార్యాలయంలో

డిహెచ్పిఎస్ రెండవ జాతీయ మహాసభ కరపత్రాలను విడుదల చేసినారు డి.హెచ్ పి.ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న రాష్ట్ర సమితి సభ్యులు నక్క వేంకటస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులను ఆర్థికంగా, రాజకీయ, సామాజిక, కుల వివక్షత, కుల నిర్మూలన కొరకు, ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని, దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయ ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించుటకు, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి 2025 జనవరి 5 6 7 తేదీల్లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్, ఖైరతాబాద్, హైదరాబాదులో అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐడిఆర్ఎం) రెండవ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ సభలకు మంచిర్యాల జిల్లా నుండి దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి రవి జిల్లా నాయకులు మిట్టపల్లి పొలు, మామిడి గోపి సిరికొండ రాయమల్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ చేయాల్సింది దీక్ష దివాస్ కాదు కేసీఆర్ దివాలా దివాస్

41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త కలకోట్ల యాకూబ్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పార్టీ శ్రేణులకు దీక్ష దివాస్ చేయాలని పిలుపునిస్తున్నారని బిఆర్ఎస్ శ్రేణులు చేయాల్సింది దీక్ష దివాస్ కాదని కెసిఆర్ దివాలా దివాస్ అని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త కలకట్ల యాకూబ్ ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కింది అన్నారు.వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర అభివృద్ధికి కేటీఆర్ హరీష్ రావు అడ్డుపడుతున్నారని అన్నారు.దీక్షల పేరుతో ఇంకా తెలంగాణ ప్రజలను మభ్య పెట్టారని చూస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు.ప్రజా సంక్షేమ పథకాలతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుంది అని కలకొట్ల యాకూబ్ పేర్కొన్నారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన కూడా చైర్మన్ ఇనుగాల

ప్రజాగొంతుక ప్రతినిధి :హనుమకొండ నవంబర్ 28



హనుమకొండ జిల్లాలో గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా నియమితులైన మహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణ స్వీకారోత్సవం జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ నియోజకవర్గం ఏమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల పురోభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు అనంతరం కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు అందరికీ అందుబాటులో ఉపయోగపడేలా ఉండాలనేవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం అని పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా గ్రంథాలయాలలో ఈ పుస్తకం కావాలన్నా అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్ కు కృతజ్ఞతలు తెల్పిన వడ్డేపల్లి బాదిత రైతులు

గత 10సం.ల నిరీక్షణ ఫలించినందుకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

గ్రీన్ జోన్ లో ఉన్న భూములను రెసిడెన్షియల్ జోన్ గా మార్చినందుకు హర్షాన్ని వ్యక్తం చేసిన రైతులు






ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:60వ డివిజన్ వడ్డేపల్లి రైతులకు చెందిన గ్రీన్ జోన్ లో ఉన్నటువంటి 100 ఎకరాల భూమిని రెసిడెన్షియల్ జోన్ గా చేయాలని 3 నెలల క్రితం వరంగల్ కుడా ఛైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారిని కలిసి విన్నవించుకోవటం జరిగింది. వారి సమస్యను పరిష్కరించి రెసిడెన్షియల్ జోన్ గా మార్చిన సందర్భంగా రైతులందరూ ఈరోజు కుడా ఛైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఎంపి కడియం కావ్య గార్లకు కుడా కృతజ్ఞతలు తెలిపారు. ఛైర్మన్ గారు మాట్లాడుతూ ఎటువంటి సమస్యలున్న మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నాగరాజు గారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మా భూములు గ్రీన్ జోన్ లో ఉండటం వల్ల నానా ఇబ్బందులకు గురయ్యామని, స్వగ్రామమైన గత మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కు పలు సార్లు విన్నవించుకున్నప్పటికి ఏనాడూ పట్టించుకోలేదని, మా సమస్యను అతి తక్కువ కాలంలోనే వరంగల్ కుడా ఛైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు ప్రత్యేక చొరవతో పరిష్కరించి రెసిడెన్షియల్ జోన్ గా మార్చినందుకు గాను ఈరోజు అందరం కలిసి కృతజ్ఞతలు తెలుపుటకు వచ్చామని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, కటకం కిషన్, అశోక్, నుయా యాదగిరి, రవీందర్ రెడ్డి, సదాశివ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని బిసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ,పద్మ శాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్ రావు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే134వవర్ధంతి కార్యక్రమాన్ని బిసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహనికి గురువారం ఘనంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తొలి మహాత్మాభిరుదాంకితులు, సామాజిక సంఘ కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా జ్యోతి రావు పూలే , వర్ధంతి కార్యక్రమం నిర్వహించుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వారు 150 సంవత్సరాల క్రితం మన దేశం బ్రిటిష్ వారి పాలనలో ఉన్న సమయంలోనే అగ్రవర్ణాల అణిచివేతకు వ్యతిరేకంగా, వెనుకబడిన వర్గాల సంక్షేమంకై, అభివృద్ధికై, హక్కులకై, స్వాతంత్రం లేని రోజుల్లోనే పోరాటాలు చేసిన మహా గొప్ప నాయకుడు పూలే అని త్యాగాలు పోరాటాలు భావితరాలకు తెలిసే విధంగా వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పూలేచరిత్ర ను పాఠ్యాంశాలలో చేర్చినట్లు అయితే నేటి యువత వారి చరిత్తో తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు వ బీసీ కుల గణనను వెంటనే పూర్తి చేసి బీసీలకు దమాషా పద్ధతి ప్రకారం 50% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి యలగందుల సుదర్శన్, మేర కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కీర్తి వెంకటేశ్వర్లు, మిట్ట కోల యుగేందర్, బైరు విజయ్ కృష్ణ గౌడ్, దాసరి వెంకన్న యాదవ్, మంతాపురం వెంకటేశ్వర్లు,కోడి లింగయ్య యాదవ్, యలగందుల వెంకటేశ్వర్లు, దోరపల్లి రవి, మట్ట రమేష్ యాదవ్, మానపురి యాదగిరి, బంటు నాగేందర్ ముదిరాజ్, పసలు సైదులు, జక్కుల రామచందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నరేందర్ కి 5000 రూ.ఆర్థిక సహాయం అందజేసిన టి జేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్


భువనగిరి నవంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి నీలం నరేందర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకొని గురువారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ రూ. 5000/- ఆర్థిక సహాయం వారికి అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన టి జె యు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కంది చంద్ర కళ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, రవ్వ శివ,జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్ , విజయ్ పాల్గొన్నారు.

## కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా

శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయంలో నేడు స్వామి వారి శాంతి కళ్యాణం ఆలయం కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:





కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా నేడు శ్రీ స్వామి వారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుదని కావున భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం కార్య నిర్వహణ అధికారి ఎంపీ, లక్ష్మణరావు, ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కళ్యాణ పీటలపై కూర్చునే భక్తులు శుక్రవారం సాయంత్రం 7:30 ని,, లోపు దేవాలయంలోకి రావాలని కోరారు. కార్తీక మాసం నెలవారి అభిషేకానికి 1216/-రూ సమర్పించిన దంపతులు, చెల్లించని భక్తులు ఎవరైనా కళ్యాణం పీటల పై కూర్చునే దంపతులు 516/- రూ చెల్లించి రసీదు పొందాలని తెలిపారు.

## ప్రతిరోజూ గంటన్నర పాటు గణితాన్ని సాధన చేయాలి.





వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి.

జిల్లాలో ఇప్పటివరకు 1, లక్ష 80వేల,463 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది)

రైతు సంక్షేమమే ధ్యేయంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా అమలు,పాపన్నపేట మండలంలో విస్తృతంగా పర్యటించి జిల్లా కలెక్టర్ కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్గురువారం, జిల్లాలోని పాపన్నపేట మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహం, దాన్ని కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు,ఈ సందర్భంగా వంట గదిని పరిశీలించి, మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయా... మెనూ కి సరిపడా గుడ్లు ఉన్నాయా లెవా అని నిర్వాహకులను అడిగారు,ఈ క్రమంలో వారు స్పందిస్తూ.. మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయని, ఉల్లిగడ్డలు పాడవకుండా గాలికి ఆరబెట్టినట్లు నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు,వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, శుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు,అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా? ఉదయం అల్పాహారం ఎన్ని గంటలకు పెడుతున్నారు? అని అడిగారు,ఈ నేపథ్యంలో వారు స్పందిస్తూ.. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని, ఉదయం అల్పాహారం 8:30 గంటలకు పెడుతున్నారని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు.అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అభ్యాస దీపికను కచ్చితంగా అనుసరించాలని, ప్రతి రోజూ స్టడీ అవర్స్ లో గంటన్నర పాటు తప్పనిసరిగా అభ్యాస దీపికలోని గణిత శాస్త్రాన్ని సాధన చేయాలని, ఈసారి వంద శాతం ఫలితాలు సాధించాలని, 10/10 జీపీఏ రావాలంటే ప్రతి రోజూ బడికి హాజరు కావాలని, విద్యార్థులకు సూచించారు,అలాగే ప్రత్యేక తరగతిలో వారంలో నాలుగు రోజులు గణితాన్ని సాధన చేయించాలని, ప్రతిరోజూ స్టడీ అవర్స్ లో రెండు సమస్యలను ఇచ్చి పరిష్కరించేలా చూడాలని, పాత ప్రశ్న పత్రాలను సాధన చేయించాలని టీచర్లను ఆదేశించారు,జిల్లాలో 1,80,463 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 250 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తివివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి కాగానే అదే రోజు మిల్లులకు తరలించాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటా పూర్తి చేసి, %శీజూఎం% లో నమోదు చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వార్డెన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

శుక్రవారం 29 నవంబర్2024

## ఉపాధ్యాయులను బోదనేతర పనులకు ఉపయోగించొద్దు: తపస్

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 28:

మెదక్ పట్టణంలోని తపస్ కార్యాలయంలో మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన పనుల నుంచి మినహాయించాలని , మధ్యాహ్న భోజన కార్మికులకు వాస్తవ ధరలకు అనుకూలంగా వంట చార్జీలు ఇవ్వాలని, క్రమం తప్పకుండా నెలనెలా జీతాలు, బిల్లులు చెల్లించాలని, పాఠశాలలో వంట నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వం కూడా నాణ్యమైన బియ్యం సప్లై చేయాలని, ఇటువంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టినప్పుడు మాత్రమే ఫుడ్ పాయిజన్ కాకుండా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, పాపన్నపేట్ ,మెదక్ మండలాల అధ్యక్షులు మంగ నర్సింలు,మెరుగు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా మధుకర్ రెడ్డి కలిసిన కాంగ్రెస్ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 28:



మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఎస్సై మధుకర్ రెడ్డిని గురువారం శివంపేట మండల పార్టీ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, బ్లక్ వైస్ బాసంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మంతురి రమేష్, చెంది మాజీ సర్పంచ్ నారాయణ,మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్,కామలయ్యగారి సత్యనారాయణ, కామలయ్యగారి వెంకటేష్, ముద్దగళ్ల నరసింహులు , గ్రామ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి గేమసింగ్ నాయక్, గన్య నాయక్, బద్దు నాయక్,అజిజ్,కొత్తపేట సారా శివ రామ గౌడ్ఉపసర్పంచ్ లచ్చులు, చింతకుంట శ్రీశైలం ముదిరాజ్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివంపేట మండలనూతనంగా వచ్చిన ఎస్సై చల్ల మధుకర్ రెడ్డి.




శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 28 :

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి ఎస్సైగా నూతనంగా విచ్చేసిన మధుకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు సూర్యం చౌహన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజనుల నాయకులు విజయ్ సింగ్, జెమ్సింగ్ నాయక్, హిరాసింగ్ చౌహన్, దుర్గ నాయక్, గన్యా నాయక్, బాల్ సింగ్ నాయక్, తదితరులు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## పంచదారతో 10అడుగుల అద్భుత శివలింగం ఆవిష్కరణ



గజ్వేల్ ప్రజా గొంతుక

భక్తితో సాధించలేనిది ప్రపంచంలో ఏదీ లేదని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు.శివునికి ఇష్టమైన కార్తీకమాసం పురస్కరించుకొని పంచదార (చక్కర ) ఉపయోగించి 10 అడుగుల పొడవుతో శివలింగం, త్రిషూలం , నాగదేవత, పరమేశ్వరుని చిత్రాలను అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో గురువారం నాడు ఆవిష్కరించి ప్రత్యేకంగా పూజించి తన భక్తిని చాటుకున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ... భగవంతునికి ప్రసాదంగా ఉపయోగించే పంచదారతోనే చిత్రాన్ని రూపొందించానన్నారు. సృష్టిలయకారకుడు పరమశివుడని కార్తీకమాసం అంతా భక్తులు శివుని సేవలో గడుపుతారన్నారు. భక్తితో సాధించలేనిది ప్రపంచంలో ఏదీ లేదన్నారు.

# పద్మశాలీలు లరాజకీయంగా రాణించాలి

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



పద్మశాలీలు రాజకీయంగా రాణించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి అన్నారు . గురువారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సూర్యాపేట పట్టణ నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు దేశంలోనే ప్రప్రదంగా కుల సంఘాల్లో పద్మశాలి సంఘం మొదటగా ఏర్పడిందన్నారు ఎన్నో కులాలకు ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలిలకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలన్నారు పద్మశాలీలు ఆర్థికంగా లేకపోవడం వల్ల అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత వృత్తికి ప్రస్తుతం ఆదరణ కరువైందని ప్రభుత్వాలు సహకరించి చేనేత వృత్తిని అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తీసుకోవాలన్నారు పద్మశాలి కులస్తులు రాజకీయాల్లో ముందు వరుసలో ఉండి కుల అభివృద్ధికి సహకారం అందించాలని సూచించారు రానున్న ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ఎక్కడైతే పద్మశాలి కులస్తులు పోటీ చేస్తున్నారు వారికి మద్దతుగా ప్రచారం నిర్వహించాలన్నారు ఖమ్మం జిల్లా నుండి సంఘ సామాన్య కార్యకర్తగా ప్రారంభించిన ప్రయాణం ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేస్తున్నానని ఇదంతా నా కుల సభ్యులు ఇచ్చిన సహకారమేనని కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పద్మశాలి కులస్తులకు పెండింగ్లో ఉన్న 300 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగిందని అదేవిధంగా కి ఫ్ట్ నిధులు 290 కోట్లు విడుదల చేయడంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు అనంతరం పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన మిట్ట కో ల సతీష్ కుమార్ తో పాటు ఉపాధ్యక్షులు కోట వీరయ్య, గంజి శ్రీనివాస్, తలిశెట్టి శ్రీనివాస్, తలిశెట్టి మారుతి, ప్రధాన కార్యదర్శిగా ఏలే ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా పరకాల శ్రీనివాస్ ,కేతం వెంకన్న ,పరకాల ప్రవీణ్ ,రెబ్బ శ్రీనివాస్ ,కోశాధికారిగా మిట్టగోల మధుబాబు తో ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు మిట్ట కోల సతీష్ కుమార్ మాట్లాడుతూ సంఘ సభ్యులు ఒకరికొకరు ఐక్యంగా ఉంటూ సంఘ బలోపే దానికి సహకరించాలన్నారు సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు జిల్లా కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం గుర్తించామని ప్రభుత్వం సహకరించి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీ ఉల్లా ,వెలుగు వెంకన్న ,ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు ,జిల్లా అధ్యక్షురాలు నక్క రమాదేవి, నాగుల వాసు, సైదులు, కార్యవర్గ సభ్యురాలు చందా హేమలత ,జిల్లా అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు ,ఉద్యోగ విభాగం అధ్యక్షుడు గుర్రం నగేష్ ,యువజన సంఘం అధ్యక్షుడు సిలువేరు సతీష్, ఏలే ప్రభాకర్, మిట్ట కోల మధు, మూశం వెంకటనారాయణ, వేణుగోపాల్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కేజీబీవీ సిబ్బంది నిరసన..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న బోధన, బోతనేతర సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కే మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి శ్రమ దోపిడీకి గురి అవుతున్నారన్నారు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. మధుసూదన్, బి. సైదులు, ఉపాధ్యక్షులు విజయ నిర్మల, ఏ. యాదగిరి, కేజీబీవీ ఉపాధ్యాయులు హేమలత, ధనలక్ష్మి, రాధ, కవిత, సులోచన కావ్య పాల్గొన్నారు.

## ఉద్యోగులు మానసిక ఉల్లాసంతో గడపాలి



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

ఖమ్మం ఆర్టీసీ ఆర్ఎం సరిరామ్ విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే ఆర్టీసీ ఉద్యోగులు వన సమారాధన కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు ఉల్లాసంతో గడపాలని ఖమ్మం ఆర్ఎం సరిరామ్ కోరారు. గురువారం మధిర డిపోలో ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో కలిసి వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం కేఎంపిఎల్ లో ప్రథమ స్థానం పొందిన పేరయ్యని శాలువాతో ఘనంగా సమర్పించారు. వన సమారాధన సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం పవిత్ర డిపో మేనేజర్ శంకర్ రావు ఉద్యోగులు టిసియన్ రెడ్డి ఎంఆర్సిరావు డి వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసు నందు మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతు పూలేకి పూలమాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ రైతుల సమస్యల కోసం పోరాడిన మొట్టమొదటి సంఘసంస్కర్త పూలే అని, రైతులు పడుతున్న అనేక ఇబ్బందులను చూసి వారి సమస్యలను ఆనాటి బ్రిటిష్ వారి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పోరాడారని, బ్రాహ్మణుడే దేవుడు అనే భావన నుండి బయటకు వచ్చినప్పుడే శూద్రులకు అతిసూద్రులకు న్యాయం జరుగుతుందని బ్రాహ్మణిజంపై నిరంతరం పోరాడిన వ్యక్తిఅని పేద రైతులు చదువుకోవాలని పోరాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు తెల్లాకుల శ్రీనివాసరావు గుగులోత్ నరేష్, బోనకల్ శాఖా కార్యదర్శి ఉప్పర శ్రీను పార్టీ సభ్యులు నారపోగు జాన్ సైమన్, ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు కెవిపిఎస్ మండల నాయకులు ఏసుపోగు బాబు, పార్టీ సీనియర్ కార్యకర్త దొప్ప సంజీవులు, బంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పించడం అంటే జ్ఞానం వైపు ప్రయాణించడమే - ప్రజా సంఘాలు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

వరంగల్ జిల్లా ఖిల వరంగల్ మండలం, శంభునిపేట, రంగశాయిపేట జంక్షన్ లో మహాత్మ పూలే గారి 134 వ జయంతి సందర్భంగా అఖిల భారత మహాత్మ జ్యోతి రావు పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ గారు మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరై పూలే, సావిత్రిబాయి పూలే గార్ల చిత్ర పటాలకు పూల మాల వేసిన అనంతరం వారు మాట్లాడుతూ... మహాత్ములకు నివాళులు అర్పించడం అంటే జ్ఞానం వైపు ప్రయానించడమే అని, దేశంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాల స్థాపించి పూలే దంపతులు షేక్ ఫాతిమా సహాయంతో సమాజంలోని రుగ్మతలను తొలగించి సంస్కరించారని అన్నారు... ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ సలీం మాట్లాడుతూ భారత దేశంలోని అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడంతో పాటు యువతకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత కు జీవనోపాధి కల్పించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గద్దల కుమార స్వామి, ప్రముఖ గాయకులు లింగాల ఇమ్మానియల్, సీ పీ యూ ఎస్ ఐ పార్టీ కార్యదర్శి గడ్డం శరత్, సీ పీ యూ ఎస్ ఐ (దళిత బహుజన శ్రామిక విముక్తి) దామెర మొగిలి, పిట్టల రాజమౌళి, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, డి ఎస్పీ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మంద రమేష్, కలకోట్ల కుమారస్వామి, కళాకారుడు వల్ల%శీ%దాస్ ఏలీయా, గద్దల దయాకర్, కంజర్ల ఏసోబు, సామాజిక కార్యకర్త డాక్టర్ బాస నరహరి తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ హెచ్ఏఎల్ లో జ్యోతీరావు పూలే వర్ధంతి కార్యక్రమం

బాలానగర్ ప్రజా గొంతుక



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ని హెచ్.ఎ.ల్ పరిశ్రమలలో హెచ్.ఎ.ల్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హెచ్.ఎ.ల్ డీజీమ్ హెచ్.ఆర్ సూర్య కుమార్ రౌట్ విచ్చేసి పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం అలుపెరుగనిపోరాటం చేసి, మహిళలు, బడుగు, బలహీనవర్గాలకు హక్కులు, విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అంటరాని తనం స్త్రీలకు విద్య అవసరమని 18వ శాతాబ్దం లోనె గ్రహించి దానికోసం తన కుటుంబం తో సహా కృషి చేసిన మహనీయుడు, నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘన నివాళి. పూలే నేటి యువతకు ఆదర్శంగా తీసుకొని నడవాల్సిన అవసరం ఎంతైనా వుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్ సత్యనారాయణ,ఓబీసీ లైసన్ ఆఫీసర్ శ్రీహరి,ఓబీసీ రాష్ట్ర నాయకులు జయందర్ గౌడ్,రికగ్నైస్డ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్ , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు,రాంచందర్, నాగార్జున, బి. యం.యస్ ప్రదానకార్యదర్శి వెంగలరావ్, శ్రీధర్, శ్రీనునాయక్,ఓబీసీ అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్,యస్.సి అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్, యస్.టి అసోసియేషన్ అధ్యక్షులు కిషన్ నాయక్, మధు, పద్మావతి,చలం,
శంకర్‌బాబు,క్రాంతికుమార్,నాగరాజు,రెహ్మాన్,షుకూర్,భూపాల్,ఆంజనేయులు,మహేందర్,సురేష్,కృష్ణాబాబు,జనార్దన్,నాగేశ్వర్రావు,రవీందర్, భోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో వరి దిగుబడి పెంచే పద్ధతులు.


శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 28:



యాసంగిలో వరి నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ ప్రతాపరెడ్డి సూచించారు. గురువారం రోజున శివంపేట మండలం, పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం మరియు మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థినిలు యాసంగి నారుమడిలో చేయాల్సిన యాజమాన్య పద్ధతుల పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నారు పోసే ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి. దమ్ము చేసి నారుమల్లకు కిలో విత్తనానికి లీటర్ నీటికి 1 గ్రాము కార్బెండజిమ్ కలిపిన ద్రవంలో 24 గంటలు నానబెట్టి తరువాత మండేకట్టిన మొలకలను నారుమడిలో చల్లుకోవాలి. ములక కట్టిన విత్తనాన్ని చల్లి వారం పాటు ఆరుతడులు ఇచ్చి మొక్క దశలో పలుచగా నీరు ఉంచాలి.ఒక ఎకరం పొలం నాటుకోవడానికి రెండు గుంటల్లో సన్న రకాలు అయితే 20 కిలోలు, దొడ్డు రకాలు అయితే 25 కిలోలు ఎత్తు మడులు పై చల్లుకోవాలి. రెండు గుంటలు నారుమడికి 2 కిలోల నత్రజని (1 కిలో విత్తనం చల్లే ముందు, మరొక కిలో విత్తిన 12 నుండి 14 రోజులకు), 2 కిలో భాస్వరం మరియు 1 కిలో పోటాష్ ఇచ్చే ఎరువులను దుక్కిలో వేసుకోవాలి. వీటితోపాటు రెండు క్వింటాళ్ల కోళ్ల ఎరువు లేదా గొర్రెల ఎరువు లేదా వర్మీ కంపోస్ట్ ని వేసి కలియ దున్నుకోవాలి.నారు ఆరోగ్యంగా పెరగడానికి పై పాటుగా యూరియా వేసినప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బెండజిమ్ ం మంకోజేబ్ కలిపి వేసుకోవాలి.జింకులోప సవరణకు లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి ద్రవణాన్ని పిచికారి చేయాలి. చలి సమస్యను అధిగమించడానికి నారుమల్ల పైన ఇనుప చువ్వలు లేదా వెదురు కర్రలతో వుతమిచ్చి పైన పలుచని పాలిదిన్ షీట్ లేదా పాలీ వువేన్ యూరియా బస్తాలతో తయారు చేసిన పట్టాలతో సాయంత్రం వేళలు కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేయాలి.రాత్రి వేళలో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామును తీసివేసి కొత్తనీరు పెట్టాలి. ఊద, ఒడిపిలి వంటి గడ్డి జాతి కలుపు నివారణకు విత్తిన 15 నుండి 20 రోజులకు సైహలోఫాఫ్ - పి - బ్యూటైల్ 1.5 మీ. లి. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడును నివారించడానికి నారు పీకే వారం రోజుల ముందు ఎకరాకి సరిపోయే నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళీకలు లేదా ఫిప్రోనిల్ 0.3 జి ఏ 600 గ్రాములు ఇసుక లో కలిపి చలుకొని పలుచగా నీరు ఉంచాలి. అలాగే నారుమడిలో అగ్గి తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లేదా ఐసోప్రోథియాలోన్ 1.5 మిల్లీలీటర్ లేదా కాసుగామైసిన్ 2.5 మిల్లీలీటర్ / లీటర్ నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలి.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థినులైన శర్వాణి, సహన, శ్రీకరి, శైలజ మరియు రశ్మిత అలాగే రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే : కుంభం

మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే : కుంభం అనిల్ కుమార్ రెడ్డి
వలిగొండ నవంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి.







యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో గురువారం రోజు శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేని ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ మెంబర్లు ఆహ్వానించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి ఆశీర్వాదాలు పొంది స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మండల పరిధిలోని వివిధ కార్యక్రమాలకు హాజరై వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో గల భీమ లింగేశ్వర స్వామి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్ల రేపాక గ్రామ పంచాయతీ శివారులో గల సర్వేనెంబర్ 580 మనిగండ్ల గుట్ట ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే గురుకుల విద్యాలయాలకు ఒకే చోట చేర్చే విధంగా నిర్మించ తలపెట్టే ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనాలు నిర్మాణం కోసం స్థలాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి తదితర అధికారులతో స్థల పరిశీలన చేశారు. అనంతరం వలిగొండ పట్టణ కేంద్రంలోని తొర్రూర్ క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా స్థాపించిన మత్యాద్రి వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ పసల సుధాకర్, డాక్టర్లు నెలకొల్పిన వైద్యశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి రెవిన్యూ అధికారులు ఆయా శాఖల అధికారులు వలిగొండ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మందు బాబులపై కొరడా.

పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ వారికీ మద్యం సేవించి పట్టుబడితే జైలుకే.
ముగ్గురికి జైలు శిక్ష. ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మందుబాబులపై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకనిఘా పెట్టారు. తాగి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కేసు నమోదు చేసి జరిమానాలతో సరిపెట్టకుండా కోర్టు ముందు హాజరు పరిచి ఏకంగా జైలుకు తరలించడం జరుగుతుంది. గత కొద్ది కాలంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ వారి సిబ్బంది వాహన తనిఖీలలో మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను కోర్టు ముందు హాజరుపరచగా పెద్దపల్లిజడ్జి విచారించి మందుబాబులకు ట్రాఫిక్ వీధులు నిర్వహించాలని, కోర్టు క్లీనింగ్ పనులు చేయాలని, కొంతమందికి జరిమానాలు, కొంతమందిని జైలు శిక్ష విధించడం జరుగుతుంది. అదేవిధంగా గురువారం రోజున14 మంది మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని పెద్దపెల్లి కోర్టులో హాజరుపరచగా జడ్జి ఎన్.మంజుల విచారించి 11 మందికి రూ.11,400/- లు జరిమానా విధించారు . సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందినఈరెల్లి సతీష్ కు 3 రోజులు,మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట కు చెందిన మొగుళ్ల సంతోష్ కు 2 రోజులు,పెద్దపల్లి పట్టణం ఉదయ్ నగర్ కు చెందిన ఎలుకపల్లి సతీష్ కు 2 రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా సిఐ అనిల్ మాట్లాడుతూ, ప్రమాదాల నివారణే లక్ష్యంగా మందుబాబులపై ప్రత్యేక దృష్టి సారించామని రోడ్డు ప్రమాదలలో అత్యధికంగా జరిగేవి మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అని అన్నారు. జరిమానాలు విధిస్తున్న చాలామందిలో మార్పు రావడంలేదని పలుమార్లు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన వారిని కోర్టు లో హాజరు పరచగా జడ్జి జైలు శిక్షతోపాటు జరిమానా లు కూడా విధిస్తున్నారు.

## జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన, లెప్రసీ పై అవగాహన, నోడల్
# సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చిన డి.ఎం.అండ్ హెచ్.ఓ. డాక్టర్ సాంబశివరావు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:






జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్.బి. సాంబశివరావు అధ్యక్షతన డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం మీటింగ్ హాల్లో లెప్రసీ అవగాహన, కేసుల నిర్ధారణ పై జిల్లాలోని నోడల్ సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగినది. జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం వరంగల్ జిల్లాలో రెండు డిసెంబర్ నుండి 15 డిసెంబర్ వరకు ఉదయము 6 గంటల నుండి 9 గంటల వరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బంది ద్వారా చేయడం జరుగుతుందని తెలిపినారు .ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సహకరించి ఒంటిపైన పారిపోయిన ,రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి సూపించాలని,చెవి వెనక, ముంజేతులు కాళ్లు ఉపరితల నరములు,చెవివేలుపల నూనె రాసినట్లు బొడిపెలు ఉన్నచో,పరీక్షలు చేయించుకొని డాక్టర్ గారి సలహా మేరకు తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని మనం చేసిన పాపాల వల్ల వచ్చిందని గాని, శాపం వల్ల వచ్చిందని అని భావించవద్దు,కుష్టి వ్యాధి మైకోబాక్టీరియం లెప్టి అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఇది అన్ని రోగములవలనే నయమవుతుందని తెలిపినారు. కుష్టి వ్యాధితో బాధపడుతూ అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో సరిచేసి నయం చేయవచ్చునని,ప్రజలంతా సహకరించి తమ వ్యాధులకు తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరినారు . శిక్షణానంతరం సర్వేకు సంబంధించిన ఐ.ఇ.సి. మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. బి.సాంబశివరావు,డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ.డాక్టర్ మోహన్ సింగ్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నరసింహారెడ్డి, డి.పి.ఎం.ఓ లు వెంకన్న,అనుపమ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నోడల్ ఆఫీసర్స్ మోహన్ రావు ,వైకుంఠం,సుజాత,మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వామ్మో చలి కాలం.. పిల్లలు జర భద్రం..

డా యం.రాజీవ్,ఎం.డి పల్మనాలజిస్ట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది.శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారి పై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డిసెంబర్ మొదలైందంటే చాలు. చలి..చలి.. వాతావరణంలోని మార్పులతో పాటు శరీరంలో అనేక మార్పులకు చేటుచేసుకుంటుంది. అయితే ఇది ఈ మార్పులు పెద్దలకు మాత్రమే కాదు.. పిల్లల పట్లకూడా తీవ్రంగా ఉంటుంది అనేది తెలిసిందే. ఈ కాలంలో పిల్లలకు సంబంధించి, పెద్దలకున్న అనేక సమస్యల్లో అసలు సమస్య పొద్దున్నే నిద్రలేవడం దగ్గర్నుంచి మొదలవుతుంది. పొద్దున్న ఎనిమిదవుతున్నా ఇంకా ముసుగులోని వెచ్చదనాన్ని విడిచిపెట్టి బయటకు రావడానికి ఇష్టపడని పిల్లల్ని ‘స్కూలుకి టైమ్ అవుతోందంటూ తిరిగి రొటీన్ లోకి తీసుకురావడానికి తల్లిదండ్రులు పడే అవస్థలు శీతాకాలంలో ప్రతి ఇంట్లోనూ సాధారణంగా కనిపించే ఆహ్లాదకర దృశ్యాలు. ఇలా పొద్దున్నే లేవడమే కాదు, చలికాలంలో పిల్లలకు మరెన్నో సమస్యలు. వీటిలో ముఖ్యమైనవి ఆరోగ్యానికి సంబంధించినవి. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల గురించి ఈ కాలంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, కొన్ని జాగ్రత్తలు పాటించాలి. పిల్లలకు కాలాలతో పనిలేదు. కాలం ఏదైనా వారి ఆటలు, వారి ఐస్‌క్రీంలు, వారి చాక్లెట్లు, వారి కూల్‌డ్రింకులు వారివే. కాబట్టి తల్లిదండ్రులే ఈ విషయాలు గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే ఈ జాగ్రత్తలు ఏమిటో తెలుసుకొనే ముందు అసలు చలికాలంలోనే పిల్లలకు ఈ ఇబ్బందులు ఎందుకొస్తాయనే పరిజ్ఞానం తల్లిదండ్రులకు ఉండడం చాలా అవసరం అనేది డాక్టర్లు చెబుతున్నారు. సీజనల్ వ్యాధులు.. లక్షణాలు వ్యాధి లక్షణాలు..మలేరియా : చలి, జ్వరం, తలనొప్పి, దగ్గు, వాంతులు, కడుపు నొప్పి, విరేచనాలు, నీరసం. డయేరియా : విరేచనాలు, కడుపు నొప్పి, వికారం. టైఫాయిడ్ : జ్వరం, నీరసం, కడుపులో నొప్పి కలరా : నీళ్ల విరేచనాలు, వాంతులు, కాళ్లు లాగడం. డెంగ్యూ: హఠాత్తుగా జ్వరం, భరించలేని తల, కండరాలు, కీళ్లు నొప్పులు, ఆకలి మందగించడం, వాంతులు, ఒంటి పై ఎర్రటి మచ్చలు,కామెర్లు : జ్వరం, అలసట, కడుపు నొప్పి, మూత్రం పచ్చగా రావడం, వికారం, కళ్లు పచ్చబడటం వంటిసీజనల్ వ్యాధులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు.చల్లటి వాతావరణంలో పిల్లలు తిరగకుండా చూడాలి.చలికాలంలో పిల్లల ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలి. శ్వాస సంబంధ సమస్యలు ఎక్కువగా వస్తాయి. జలుబు, తీవ్ర జ్వరంతో పాటు ఆయాసం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. డాక్టర్‌ని సంప్రదించడంలో నిర్లక్ష్యం చేయకండి. చలికాలంలో పిల్లలకు సర్వసాధారణంగా వచ్చే అనారోగ్యాలు దగ్గు, తుమ్ములు, జలుబు, చర్మం పగలడం. ఇవి చెప్పుకోడానికి, చూడ్డానికి, చిన్నవిగానే అనిపిస్తాయి. దాంతో తల్లిదండ్రులు తమకు తెలిసిన చిన్న చిన్న చిట్కా వైద్యాలను పిల్లల మీద ప్రయోగించే ప్రయత్నం చేస్తారు. వాటితోనే తగ్గిపోతుందనుకుంటారు. కానీ చలికాలంలో పిల్లలకి సోకే వైరస్‌లు మామూలు చిట్కాలకు తగ్గవు. స్వంత వైద్యంతో యాంటి బయోటిక్స్ వాడుతున్నారు అలా చేయకూడదు. చాక్లెట్లు, ఐస్క్రీం, చల్లని పానియాలకు పిల్లలను దూరంగా ఉంచాలని హెచ్చరిస్తున్నారు.

# పలు శుభాకార్య వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ప్రతినిధి:



హనుమకొండ %ఖఖ% ఎక్స్ రోడ్డు లోని గోల్డ్ ఫ్లవర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన కర్ర రమా - కీ. శే డాక్టర్ కర్ర రాజిరెడ్డి మనవరాలు కర్ర తరుణ్ కావ్య గార్ల కూతురులు చిరంజీవిలు స్మయ, సియ గార్ల నూతన ఫలవస్త్రాపుష్పలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి శ్రీ నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి.అనంతరం ఎర్రగట్టు గుట్ట %మీా=% గార్డెన్స్ లో జరిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డిపాటి విమల రవి గార్ల కుమార్తె చి. ల. సౌ పూజిత వెడ్స్ చి.మురళిల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి.

# చలో హైదరాబాద్ ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ వన్ ప్రమోషన్ల కొరకై హైదరాబాద్ డీ హెచ్ కార్యాలయనికి ఉద్యోగులకు పిలుపునిచ్చిన తెలంగాణ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నిజాముద్దీన్.

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



డిహెచ్ కార్యాలయం 29-11-24 శుక్రవారం రోజున ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ వన్ ప్రమోషన్ల కొరకై యూనియన్ నాయకులు అందరూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు చేరుకోగలరు పిలుపునిచ్చిన తెలంగాణ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నిజాముద్దీన్ సీనియారిటీలో ఉన్న సభ్యులు మరియు కమిటీ సభ్యులు హాజరు కావలసిందిగా కోరుచున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులందరికీ ప్రమోషన్ల ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ వన్ నిమిత్తమై (డి.హెచ్) డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఏ మెడికల్ కాలేజీలో అయితే గ్రేడ్ వన్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు శాంక్షన్ కాలేదో అట్టి మెడికల్ కాలేజీల నుండి గ్రేడ్ వన్ పోస్టులు సాంక్షన్ చేయించుట కొరకై హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కూడా సాయంత్రం కలవడం జరుగుతుంది.ప్రొవిజినల్ సీనియార్టీ లిస్టులో ముందు వరుసలో ఉన్న గ్రేడ్- 2 ల్యాబ్ టెక్నీషియన్ అందరూ ఖచ్చితంగా (సీ.ఎల్) క్యాజువల్ లీవ్స్ పెట్టుకుని రావలసిందిగా ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

# చేనేత పద్మ సమైక్య

ప్రజా గొంతుక నవంబర్ 29 డివిజన్ ప్రతినిధి దేవరకొండ జిల్లా నల్గొండ



రిజిస్టర్ నెంబర్ 946/2019 తేదీ 28/11/2024. నియామక ఉత్తర్వులు హైదరాబాద్. విడుదల-చేనేత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వారి ఆదేశానుసారం మరియు చేనేత పద్మ సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరందాస్ వేణు గోపాల్ ఆదేశానుసారంనల్గొండ జిల్లా దేవరకొండ పట్టణానికి చెందిన సిరం దాస్ వెంకటేశ్వర్లు నల్లగొండ జిల్లా మీడియా అధ్యక్షులుగా నియమించడం జరిగినది. ఇట్టి నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది. పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత పరిరక్షణ కోసం అవిశ్రాంత కృషి చేయాలని చేస్తారని ఆశిస్తూ మీకు హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు. కొండ రామ మోహన్ నేత. రాష్ట్ర అధ్యక్షులు. 7702491933. తిరందాస్ వేణుగోపాల్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 28, ప్రజా గొంతుక




రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం నర్కుడ గ్రామానికి చెందిన కొర్ర రుక్కమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ?60,000 చెక్కును రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయి అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:నీరటి రాజు ముదిరాజ్,సందనవెల్లి శ్రీనివాస్గుండాల విశ్వనాథం,నీరటి అశోక్ ముదిరాజ్,కొర్ర శ్రీను నాయక్ఈ కార్యక్రమం గ్రామ ప్రజల చెంత ప్రభుత్వం తీసుకువస్తున్న సహాయ కార్యక్రమాలపై నమ్మకాన్ని పెంచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# ప్రతి ఒక్కరు కుటుంబ సర్వే చేయించుకోండి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగవరం గ్రామములోని గ్రామ ప్రజలందరు కుటుంబ సర్వే చేయించుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇంకా ఎవరైనా గ్రామంలో కుటుంబ సర్వే చేయించుకోని వాళ్ళు ఉంటే సర్వే చేయించుకొనుటకు అవకాశం ఉన్నది, కావున గ్రామ పంచాయతీ కార్యాలయం నందు లేదా ఫోన్ ద్వారా సంప్రదించగలరు. మేము మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే పూర్తి చేస్తామని తెలిపారు.ఇది అతి ముఖ్య విషయంగా భావించగలరని గ్రామ ప్రజలకు తెలిపారు.ప్రతి ఒక్కరు ఈ కుటుంబ సర్వేలో పాల్గొన వలసిందిగా తెయజేశారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ టిడిపి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి గాని కార్యకర్తల నుంచి గాని విశేష స్పందన వస్తుందని తెలిపినారు అలాగే స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు చేసినటువంటి అభివృద్ధి పనులు వాటిని చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెల్లారు అని చెప్పి అలాగే తెలంగాణ వచ్చే పది సంవత్సరాలు గడిచిన గాని ఇంకా తెలుగుదేశం పార్టీ చేసినటువంటి అభివృద్ధి కనబడుతుంది అ అభివృద్దే ఈరోజు సభ్యత్వ నమోదుకు ఉపయోగపడుతుంది. అత్యంత ఉత్సాహంతో సభ్యత్వ నమోదులో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణ తేజ, తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్, సాయికిరణ్, బబ్లు, సీనియర్ కార్యకర్తలు నల్ల మల్లయ్య తూర్పునూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 27,000/- రూపాయలు ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన కిరీటి - చిట్టి దంపతుల కుమారుడు ప్రమాదవశాత్తు వేడివేడి సాంబార్ లో పడడం జరిగింది.వీరి కుటుంబానికి మా వంతుగా ఆర్థిక సహాయం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,కీలక సభ్యులు అలువల పృథ్వి,ఊరటి రవికుమార్ (కాకతీయ వాటర్ ప్యూరిఫైయర్ హనుమకొండ,(ఫ్రెండ్స్ ఫ్యామిలీ ) వీరి ఆధ్వర్యంలో వాట్సప్ ద్వారా దాతల సహాయంతో సేకరించిన అమౌంట్ మొత్తమును బ్లూ లైన్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న బాబు తల్లిదండ్రులకు కిరీటి - చిట్టి 27,000/- రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు(స్విమ్మర్ రాజు)కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్ ,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,గజ్జెల సుహాస్ని,అలువల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్ ,ఊరటి రవికుమార్,సాయికృష్ణ,సృజన,జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ(హైకోర్ట్ అడ్వకేట్),యాద రవికుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ ,మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ గార్లు పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలన విజయోత్సవాల కోసం ప్రత్యేక పారిశుద్ధ్య చేస్తున్న కోరుట్ల పురపాలక సంఘం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా 2024 డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించుటకు కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు స్ట్రాం వాటర్ డ్రైన్ లో పూడిక తీస్తున్న పనులను కోరుట్ల కమిషనర్ బట్టు తిరుపతి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ డిసెంబర్ ఒకటి నుండి తొమ్మిది వరకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని ప్రతి వార్డులో మెయిన్ డ్రైనేజీలు, వార్డులలో ఉన్న మురికి కాలువలు తీయించి ట్రాక్టర్ ద్వారా లిఫ్ట్ చేయించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ,మున్సిపల్ జవాన్లు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్ కు సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని నేషనల్ హాకర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన అవార్డు గ్రహీత కటుకం గణేష్ కు చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి కాలంలో వివిధ రోగాలకు పాలవుతున్న వారికి రక్త దానం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని, రక్తదాన ఉద్యమాన్ని చేపట్టి కోరుట్ల పట్టణం పేరును నలు దిశలా వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తి గణేష్ అని. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హాకర్ ఫెడరేషన్ అధ్యక్షులు షాహిద్ మొహమ్మద్ శైక్, ఉపాధ్యక్షులు అబ్దుల్ ముసవీర్,ఎండి అహ్మద్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, జాను తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే కుల వ్యతిరేక సంఘసంస్కర్త గొప్ప రచయితని అన్నారు పూలే అంటరానితనం నిర్మూలన కోసం పని చేశాడన్నారు అణగారిన ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని జువ్వాడి కృష్ణారావు కొనియాడారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకల నర్సయ్య ఎం ఏ నయిం పోతుగంటిశంకర్ గౌడ్ చిట్యాల లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రమేష్ తెడ్డు విజయ్ పసుల కృష్ణ ప్రసాద్ సదులవెంకటస్వామి బోయిని నాగరాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నబీ కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కోరుట్ల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముహమ్మద్ నబీ సోదరుడు ముహమ్మద్ అక్బర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజున మరణించడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆయన కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసి, పరామర్శించారు.. ఈ పరామర్శలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్కము చిట్టి బాబు, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేశ్, కాంగ్రెస్ నాయకులు ధ్యాగ గంగాధర్, సయ్యద్, బూత్ ఎన్రోలర్ రాజేందర్,బర్కము గంగాధర్, ముహమ్మద్ నసీర్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బక్కన్న, వెంకటాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రసత్ పాషా,రహీమ్ , నజీర్, పంబాల ప్రవీణ్,అజ్జు తదితరులు పాల్గొన్నారు..

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం:సింగపురం ఇమ్మానుయేల్ రాజ్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



మృతుల కుటుంబాలకు సింగపురం కుటుంబం అండగా ఉంటుందని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగపురం ఇందిర తనయుడు ఇమ్మానుయేల్ రాజు అన్నారు.గురువారం ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి రవీందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొంగటి శ్రీకాంత్,పోలు చంద్రయ్య,అఖిల్,శ్రీధర్,రాజేందర్ గారు, చార్లెస్ గారు,గడ్డం సురేష్,శ్రీపతి రాజేందర్,మోహన్,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సింగపురం దయాకర్,జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సింగపురం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ఫుడ్ పాయిజన్ తో శవాలుగా మారుతున్న విద్యార్థులు.

విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన ప్రదర్శన ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నస్పూర్ లో విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నస్పూర్ మండల ఉపాధ్యాయులు ఈ వెంకటేష్ మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ గురై మరణించిన శైలజ(16)విద్యార్థినిది ప్రభుత్వ హత్యే రాష్ట్రంలో రోజురోజుకు విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని, అందులో భాగంగానే రోజుకో జిల్లాలో ఫుడ్ పాయిజన్ , విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని. విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలతో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిసన్ కేసులు వెలుగు చూస్తున్న, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, వంకిడి ఘటనలో విద్యార్థిని చనిపోయిన కూడా, ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే రాష్ట్రంలో విద్య వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి…ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నారాయణపేట మణుగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సామగ్రా విచారణ జరిపించాలని ఘటనకు కారకులైన వారిని శిక్షించాలని కోరారు.రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు…. లేనిపక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బండి సత్యనారాయణ నస్పూర్ మండల కమిటీ సభ్యులు ప్రణయ్, శ్రీశాంత్, అభిరామ్, శిరీష తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల హక్కులను కాపాడుదాం

తహసిల్దార్ పున్నం చందర్.. ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్







బోనకల మండల కేంద్రంలో జరిగిన పిల్లల హక్కులను కాపాడటం తల్లిదండ్రులుగా మన బాధ్యత అని తహసిల్దార్ పున్నం చందర్ అన్నారు. బోనకల్ లోని రైతు వేదిక నందు ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో పిల్లల విద్య మరియు రక్షణ అనే అంశంపై పిల్లల తల్లిదండ్రులతో, కమ్యూనిటీ సభ్యులతో మండల స్థాయి ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని బాల్యవివాహాల విషయంలో ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించమని అలాంటి సందర్భాలు ఎవరికైనా తెలిసినట్లయితే 1098 లేదా 100 నెంబర్ కానీ లేదా గ్రామస్థాయి అధికారులకు గానీ తెలియజేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా పిల్లలందరూ బడిలో మాత్రమే ఉండాలని పిల్లలను పనికి తీసుకెళ్లడం కూడా నేరమని ఆయన తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తమ సొంత పనులకు కూడా వినియోగించుకోవద్దని పూర్తిస్థాయిలో పిల్లల యొక్క చదువు, వారి యొక్క అభివృద్ధి పైన దృష్టి సారించాలని అన్నారు. పిల్లల హక్కుల కోసం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎఫర్ట్ సంస్థ ను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులే మొదటి గురువులని వారి తర్వాత స్థానం పాఠశాల టీచర్లదని అన్నారు. పాఠశాలలో జరిగే పాఠశాల అభివృద్ధి కమిటీలలో అదేవిధంగా పేరెంట్ టీచర్ మీటింగ్లలో తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా విధిగా పాల్గొనాలని ఆయన సూచించారు ప్రస్తుత సమాజంలో లింగ వివక్షతకు తావులేకుండా బాలబాలికలు అందరూ కూడా సమానమేనని ఆ విధంగా పిల్లలను ప్రోత్సహించినట్లయితే బాలలతో పాటుగా బాలికలు కూడా అన్ని రంగాలలో ముందుకు పోగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్, సంస్థ సిబ్బంది కరుణ, అరుణ, నరసమ్మ, గురవమ్మ, రాణి, లాల్ బి, మౌనిక, దేవమణి, ఉష పాల్గొన్నారు.

# హలో మాల చలో హైదరాబాద్ మలాల సింహ గర్జన మహాసభ ను విజయవంతం చేద్దాం

- మందకృష్ణ మాదిగ మీద ప్రధాని మోడీకి ప్రేమ ఉంటే బిజెపి జాతీయ పార్టీ అధ్యక్షునిగా నియమించాలి - మందకృష్ణ మాదిగ నోరు అదుపులో పెట్టుకో గడ్డం వివేక్ వెంకటస్వామి పైన దుష్ప్రచారం చేస్తే నాలుక గుంజి కోస్తాం
- డాక్టర్ పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు మాల మహానాడు ఆఫ్ ఇండియా ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



మాల మహానాడు ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లాముఖ్య నాయకుల జమ్మికుంట మండలంలోని ప్రెస్ క్లబ్ లొ జాతీయ కార్యదర్శి మాదాస్ మహేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా డాక్టర్ పసుల రాం మూర్తి హాజరు అయ్యి ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం భావ్యం కాదు అన్నారు వర్గీకరణ మనువాదుల కుట్ర రిజర్వేషన్లను తొలగించే కుట్ర దగా చేస్తుంది అని మండిపడ్డారు మందకృష్ణ మాదిగను పావుగ వాడుకుని దళితుల మధ్య చిచ్చు 30 సంవత్సరాల నుండి అగ్రవర్ణ రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయన్నారు మందకృష్ణ మాదిగ మీద ప్రధాని మోడీకి ప్రేమ ఉంటే జాతీయ అధ్యక్షునిగా నియమించాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ మాలలను కించపరచడం పై అంబేద్కను డా" వివేక్ వెంకటస్వామి పై చులకన హేళన అవమాన పరుచడం చేస్తే నాలుక బయటకి లాగి కోస్తామని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీని మాలలు మొదటి నుండి సపోర్ట్ చేశారు దానికి బదులు గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దంజీవయ్య ను ముఖ్యమంత్రిని కాంగ్రెస్ పార్టీ జతీయ అధ్యక్షులుగా ఖర్గే కు అవకాశం ఇచ్చారు .అన్నారు మందకృష్ణకు మాదిగలకు బీజేపీ పార్టీకి ప్రేమ ఉంటే లక్ష కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోమని అన్నారు. మాలలు అంబేద్కర్ వాదాన్ని రాజ్యాంగాన్ని బ్రతికించుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు అగ్రవర్ణ రాజకీయ పార్టీలు మాలల జనాభా తక్కువ ఉందని దుష్ప్రచారం చేయడం భావ్యం కాదు అన్నారు మందకృష్ణ మాదిగ చెప్పేది అన్నీ అబద్ధాలే అన్నారు మాలల పై ఏడ్వడం కంటే 15% నుండి 30 శాతంకు పెరిగినము 30 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుదాము అని కోరుతున్నామన్నారు మనువాద బిజెపి పార్టీ మనువాద కుట్రను వీడనాడి రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రాజ్యాంగం మీద ప్రమాణం చేశాడు ఆ ప్రకారం పరిపాలన ఉండాలన్నారు రాష్టం లోని గ్రామాల పట్టణాల నుండి మాలలు ప్రజలు మహిళలు యువకులు, విద్యార్థులు ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరు అయ్యి విజయవంతం చేయాలని డాక్టర్ పసుల రాంమూర్తి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేదరి నరేందర్, జిల్లా కార్యదర్శి భోగం చిరంజీవి, కాశమల్లే రమేష్, బిట్ల మోహన్ మండల అధ్యక్షులు ,భోగం నరసయ్య, బిట్ల చంద్రమౌళి, భోగం రాజు చిన్న,బొగం రాజు పోతుల కిషోర్, తోకల పవన్, రౌతు విగ్నేష్, రౌతు సన్నీ, పోతుల రాజేష్, కట్ట రాజేందర్ ,గొల్ల సంపత్ ,పోతుల దిలీప్ తాడెం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకోని పాలకులు.: కె.ఎల్.ఆర్



ప్రభుత్వ ఉద్యోగిగా చూపి నిరుపేదకు పెన్షన్ ఆపిన అధికారులు.
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్

గత బీఆర్ఎస్ హయాంలో భూ సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దశాబ్దకాలం విఫలమయ్యారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జెన్నాయిగూడ రైతు సమస్యలపై రచ్చబండ నిర్వహించిన కేఎల్ఆర్ కు ఓ నిరుపేద తన గోడు వెళ్లబోసుకున్నాడు. గాడగుట్టి సత్యనారాయణ అనే రైతు పేరు ప్రభుత్వ ఉద్యోగిగా నమోదు అయింది. దీంతో పెన్షన్ నిలిచిపోయింది. గత పాలకులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని వాపోయారు.దీంతో స్పందించిన లక్ష్మారెడ్డి... వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన ఉద్యోగి స్థానంలో ఫించన్ లబ్ధిదారుడిగా పేరు నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.

# జెడ్పిటిసి నిధులతో సీసీ రోడ్లప్రారంభం.



మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జెడ్పిటిసి నిధులతో 14 లక్షల సిసి రోడ్లు వేయించడం జరిగింది. ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ క్రిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాలతో మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జెడ్పీ నిధులను నిధులు 14 లక్షల సిసి రోడ్లు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చాకలి యాదయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బసవ శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచ్ పెంటల కుమారి, రాయప్ప మాజీ ఎంపీటీసీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,తౌంట ఈశ్వరయ్య,ఆవుల రఘుపతి,ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు సభ మల్లేష్ మాజీ వార్డు సభ్యులు ఎర్ర తౌంట నరసింహ,ఏ.రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు, ఎన్.బాలరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్,ఇంద్రమ్మ కమిటీ సభ్యులుఆవుల రమేష్,వెంకటేశ్వర్ల గుట్ట అధ్యక్షులు,ఏ.రాజు గౌడ్ ఉపాధ్యక్షులు,వడ్ల కుమార్ చారి,పసునూరి వెంకటేష్ చారి కట్ట మిషన్ జై తదితరులు పాల్గొన్నారు.







# జర్నలిస్ట్ కి ఘన నివాళు లర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆడేపు సాగర్ అనారోగ్య%శీ% తో మృతి చెందడం బాధాకరమని, ఆయన మరణం తీరని లోటని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు.గత కొద్ది రోజులుగా ఎంజీఎంలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు ఆడేపు సాగర్ గురువారం ఉదయం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆయన ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటు%శీ%బ సభ్యులను పరామర్శించారు. ఆయనతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గంగయ్య పల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నిక.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 28 :

అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముదగల్ల లక్ష్మీనర్సయ్య అన్నారు. మండల పరిధిలోని గంగయ్య పల్లి లో గురువారం ముదిరాజ్ సంఘం కార్యవర్గాన్ని మండల శాఖ అధ్యక్షులు లక్ష్మీ నర్సయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా అధ్యక్షునిగా పెద్ద దాసరి నాగరాజ్, ఉపాధ్యక్షునిగా తలారి సురేష్, కోశాధికారిగా ముత్యాలు, సహాయ కార్యదర్శిగా రమాకాంత్, కోశాధికారిగా అశోక్, సలహాదారుగా యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తమపై నమ్మకంతో అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నాగరాజ్ తెలిపారు.

## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

అభిమానులు అందరి తరపున వంశీకృష్ణారెడ్డికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన వంశీకృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా.. అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతూ.... నిత్యం ప్రజల్లో ఉండే మనిషి ఏ మనిషి ఆపదలో ఉన్న నేను ఉన్న అని ముందుకు వచ్చే మనిషి మన వంశీకృష్ణారెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు మీకు అందజేయాలని కోరుకుంటూ... నీ అభిమానులు అందరూ కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుంది అలాగే మీ రాజకీయ జీవితం కూడా ఇంకా ప్రజల్లోకి ముందుకు కొనసాగాలని మీసేవ భావాలు ఇంకా ప్రజల్లో కొనసాగాలని ఆకాంక్షిస్తూ.... మరొక్కసారి జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ......

## దుర్గా మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఇమ్మానుయేల్ రాజ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని వేలేరు మండలం సోడషపల్లి గ్రామంలో దుర్గా మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగపురం ఇందిర గారి కుమారుడు యువ నాయకులు ఇమ్మానుయేల్ రాజ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుర్గా మాత అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు, గ్రామం పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం కమిటీ సభ్యులు ఇమ్మానుయేల్ రాజ్ గారిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు దయ్యాల స్వామి,గ్రామ ప్రధాన కార్యదర్శి మహేష్,వైస్ ప్రెసిడెంట్ నమిండ్ల భాస్కర్,మహిళా అధ్యక్షురాలు కొట్టే స్వప్న,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్,చెల్పురు బీసీ మండల అధ్యక్షులు బాలరాజు,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, చిల్పూర్ మండల్ అధికార ప్రతినిధి లవన్ కుమార్,సోషల్ మీడియా ఇన్చార్జి సలీమ్,యూత్ కాంగ్రెస్ నాయకులు రణధీర్,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సింగపురం దయాకర్,జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సింగపురం నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కార్తికమాస వనభోజనాలు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్,



మండలంలోని పాశంవారిగూడెం గ్రామంలో బీఆర్ఎస్రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారము కార్తిక మాస వనబోజనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారులోని బాపని ఎల్లమ్మ దేవాలం వద్ద కార్తిక మాస వన భోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్తిక వనమహోత్సవ సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ, గంగిడి వెంకట నారాయణరెడ్డి, రాంరెడ్డి, భూపాల్రెడ్డి,సువర్ణ, లలితమ్మ, శోభ, యాదయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



## నవతరం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నవతరం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం గాంధీ సెంటర్ నందు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నవతరం కార్యదర్శి మేకల రమేష్ నవతరం ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు నవతరం గౌరవ సభ్యులు సక్కుర్తి ముత్యాలరావు దేవరకొండ ఏడుకొండలు దేవరకొండ సుధాకర్ దేవరకొండ శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవతరం ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం మా సంఘం ఆధ్వర్యంలో చేయడం ఎంతో ఆనందంగా ఉందని జ్యోతిరావు పూలే గారు దేశానికి చేసిన సేవ మరువలేనిదని ఆయన చేసిన సేవలు కొనియాడుతూ ఈ యొక్క వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం




### షాద్‌నగర్ లో ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించేందుకు అశ్రీత ఎన్జీవో షాద్‌నగర్ పట్టణ బస్టాండ్ వద్ద "బాల్య వివాహాలను నిర్మూలిద్దాం" అనే సందేశంతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించింది.ఈ సందర్భంగా ఎన్జీవో ప్రతినిధులు మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 2006లో ప్రవేశపెట్టిన బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం, 18 సంవత్సరాల లోపు బాలికలు మరియు 21 సంవత్సరాల లోపు బాలురు వివాహం చేసుకోవడం నేరమని గుర్తు చేశారు. ఈ చట్టాన్ని పాటించకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హితవు పలికారు.బాల్య వివాహాలు వ్యక్తుల భవిష్యత్తును నాశనం చేస్తాయి.చిన్న వయసులో వివాహం కారణంగా పిల్లలు శారీరక, మానసిక క్షేమాన్ని కోల్పోతారు.విద్య ఆగిపోవడంతో పాటు, మనోవేదనకు గురయ్యే పరిస్థితులు ఏర్పడతాయి.షీ టీం, ఎన్జీవోలు వంటి సంస్థలు బాల్య వివాహాలను అడ్డుకునేందుకు, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అలాగే బాల్య వివాహాల నివారణకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని,పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఎన్‌పీఆర్‌డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి,మార్ల ఆంజనేయులు,దేవీప్రసాద్,పండుగ శ్రీకాంత్,గణేష్,మార్ల అక్షిత, మార్ల శ్నేహ,విద్యార్థులు తదితరులుఈ ర్యాలీ ప్రజల్లో మంచి స్పందనను పొందింది మరియు బాల్య వివాహాల నిరోధానికి అందరూ కట్టుబడాలని అభిప్రాయపడ్డారు.

## మీనాక్షి ఫ్యామిలీ రెస్టారెంట్ హెూటల్ ను ప్రారంభించిన

ప్రజా గొంతుక నవంబర్ 28 డివిజన్ ప్రతినిధి శిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ ఎమ్మెల్యే బాలు నాయక్ నేరేడు గొ మ్ము మండలం పోలేపల్లి ఎక్స్ రోడ్ వద్ద మీనాక్షి ఫ్యామిలీ రెస్టారెంట్ హెూటల్ ను ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. అనంతరం హెూటల్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు . ఎమ్మెల్యే హెూటల్ యాజమాన్యంతో గురువారము మాట్లాడుతూ హెూటల్లో రుచికరమైన వంటకాలతో వచ్చే కస్టమర్లకు అందించాలని కస్టమర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి సర్వీస్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తదుపరి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో నల్గొండ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్ కాన్ తిప్పర్తి రుకుమారెడ్డి మాజీ ఎంపీపీ గోవింద్ యాదవ్ ఇప్ప బస్వారెడ్డి కొండల్ రెడ్డి సురేందర్ రెడ్డి కొర్ర రామ్ సింగ్ షేక్ పాషా కుంభం నిరంజన్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్నకు మొక్కులు చెల్లించిన ఉద్యమకారులు...

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :





పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలోతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.అంతకుముందు కరీంనగర్ నుంచి వేములవాడ వరకు మహా పాదయాత్రగా నడుచుకుంటూ వచ్చారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాల ఉద్యమం చేశామని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం సందర్శించిన మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




మోత్కులగూడెం అంగన్‌వాడీ కేంద్రం -1 లో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు సందర్శించారు.అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు, వారి తల్లులకు పోషకాహారం పైనా అవగాహన కల్పించారు .పోషకాహారం తిసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు మరియు గృణహత్యాలు పైనా అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఈ.కీర్తి,ప్రతిభ,షీబా,కీర్తన,ఎస్.కీర్తి,రక్షిత,జ్యోష్ణవి మరియు అంగన్‌వాడీ టీచర్ శారద,ఆయ శ్యామల,గర్భిని స్త్రీలు ,బాలింతలు ,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఇండియాలోనే తెలుగు రాష్టాలలో 23 స్థానంలో తెలంగాణ విద్యార్థిని లహరి

సిఈడిఈఎస్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందజేయడం జరిగింది
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన విజయ రామ సాయి భద్రం కూతురు లహరికి దేశంలోనే ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో మన రెండు తెలుగు రాష్ట్రాలలో లహరికి 23 ర్యాంకు రావడం జరిగింది సమావేశంలో లహరి తల్లిదండ్రులు విజయరమ, సాయి భద్రం,కి ఘనంగా సన్మానం చేసిన అనంతరం ఆ యొక్క గోల్డ్ మెడల్ పథకాన్ని అందజేయడం జరిగింది పెద్దపులి నాగారంగ్రామానికి చెందిన విద్యార్థినికి దేశంలోనే 23 వ ర్యాంకు రావడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు గ్రామ ప్రజలందరూ....

### అకాల వర్షాల దృష్ట్యా రానున్న 3 రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలి...


## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :రానున్న మూడు రోజులపాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఆవిష్కరణ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్యే నెక్కొండ తెలుగు తల్లి సెంటర్లో గౌడుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిసహకరించిన దాతలైన పుట్టపాక యాదగిరి, కారింగుల సురేష్,మేడగోని వెంకటేశ్వర్లు,విగ్రహ కమిటీ నిర్వాహకులు తాళ్ళపెల్లి చెన్నకేశవులు, గిరగానిశ్రీనివాస్,గద్దం శ్రీనివాస్, పలుసం పూర్ణ చందర్ గౌడ్ ,సంఘ సొసైటీ అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్యను, ఎమ్మెల్యే అభినందించారుఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ రంజిత్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి,మాదాటి శ్రీనివాస్ గౌడ్, సొసైటీ చైర్మన్ మారం రాము, బిఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, దొనికెన,సారంగం,సంఘం నాయకులు కక్కెర్ల ఐలయ్య, మాదాటి.శ్రీనివాస్,గద్దంఆనందం తదితరులు పాల్గొన్నారు





# కుష్టువ్యాధిగ్రస్తులగుర్తింపుఉద్యమం

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) నవంబర్ 28 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(పాల్వంచ )జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం లో బాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులు గుర్తింపు ఉద్యమంలి నకు సంబంధించి 2024 నవంబర్ 28 గురువారం వైద్య ఆరోగ్య శాఖ లొ పనిచేస్తున్న వైద్య అధికారులకు మరియు సూపర్వైజర్స్ లకు ఒక రోజు శిక్షణ కార్య క్రమ%శీ % భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ గారి ఆధ్వర్యంలో పాల్వంచ మీటింగ్ హాలు లో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం 02.12.2024 నుండి 15.12.2024 వరకు నిర్వహించబడును. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి ఇంటిని మా ఆరోగ్య కార్యకర్తలు,ఆశాలు సందర్శించి కుష్టు వ్యాధికి సంబంధించిన లక్షణాలైనా ఆస్పైన్ స్పర్శలేని, మొద్దు బారిన, రాగి వర్ణంలో ఉన్నటువంటి మచ్చలు అదేవిధంగా తిమ్మిరిగా ఉండేటటువంటి మచ్చలు మరియు చర్మం పైన వెంట్రుకలు రాలిపోయి చెమట పట్టకుండా ఉన్నటువంటి మచ్చలు ఉన్నచో కుష్టు వ్యాధి గా అనుమనిచ్చు వచ్చని అటువంటి కేసులను ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బాలాజీ నాయక్ ,డాక్టర్ మధు వరన్, డాక్టర్ స్పందన ,డాక్టర్ కళ్యాణ్ , డిప్యూటీ లెప్రసీ అధికారులు బద్రు, మోహన్ రావు ,గన్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మడక లో పాలకేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన... కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలంలోని మడక గ్రామంలో పాడి రైతులు స్వచ్ఛందంగా నిర్మించుకున్న పాలకేంద్రం నూతన భవనాన్నికరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు ప్రారంభించారు. గ్రామ పాల ఉత్పత్తిదారులు తాము పొదుపు చేసుకున్న సొమ్ముతో సుమారు 5 లక్షల రూపాయల విలువ గల భవనాన్ని గ్రామ పాల ఉత్పత్తిదారుల పాలకవర్గం అధ్యక్షులు గుడిపాటి కేశవరెడ్డి తో కలిసి ప్రారంభించిన కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ, తమ సంస్థ పక్షాన 440 కోట్ల టర్నోవర్ లో 375 కోట్ల రూపాయల ఆదాయాన్ని పాడి రైతులకు అందజేశామని తెలిపారు. అంతేకాకుండా పాడి రైతుల ఇంట్లో ఆడపిల్ల కళ్యాణానికి పుస్తెమట్టెలు, పశు బీమా, సబ్సిడీపై దాణా సరఫరా లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. భవన నిర్మాణానికి సంస్థ పక్షాన లక్ష రూపాయలు అందజేశామని గ్రామంలో పాల సేకరణ రోజుకు 100 లీటర్లు దాటితే మరింత సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ.. దశాబ్ద కాలం క్రితం ప్రారంభించిన పాల ఉత్పత్తిదారుల సంఘానికి గ్రామ కూడలి పెద్ద బండపై నూతన భవన నిర్మాణం కల నేడు సాకారం అవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. భవన నిర్మాణంలో అనేక ఆటంకాలు ఎదురైనప్పటికీ పాడి రైతుల సహకారంతో పూర్తి చేయగలిగామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్ సుధాకర్ రావు, డైరీ మేనేజర్ అంజిరెడ్డి ,అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్లు రంజిత్ కుమార్, సమ్మయ్య డెయిరీ వెటర్నరీ డాక్టర్ అశోక్ తో పాటు గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి రాపోలు బాపూరావు డైరెక్టర్లు గోదరి లక్ష్మయ్య, శంకర్ ,పర్శయ్య, వన్నారెడ్డి రమేష్, రాజ కొమురయ్య, శంకరయ్య మరియు పాల రైతులు కోమల్ రెడ్డి, ఓదెలు, ఎడ్ల రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన వారోత్సవాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష...

- వార్డులలో పనులు పూర్తి చేయాలి... మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో మరి కొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా వార్డులలో ఉండే వార్డ్ ఆఫీసర్లు వార్డ్ కన్వినర్ గా వ్యవహరించి, వార్డులలో ఉన్న ప్రతి సమస్యను గ్రహించి, వార్డులలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, వార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. గురువారం మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్, రెవిన్యూ సిబ్బంది తోమున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ ఆయజ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం ప్రారంభించే ముందు వాణిజ్య ప్రాంతాల్లోని అన్ని చెత్త డబ్బాలను శుభ్రం చేయాలి. డ్రెయిన్లలో పూడిక తీయడం రేపటి నుండి ప్రారంభమవుతుందని, 30 నవంబర్, 2024 లోపు సిల్ట్ ఎత్తివేత పూర్తవుతుందన్నారు. స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి కళాకారులను గుర్తించడం జరుగుతుందని, డిసెంబర్ 01 వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించే కార్యక్రమంలో వారిని పాల్గొనడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు మునిసిపల్ సిబ్బందికి సెలవులు మంజూరు చేయబడవని వారు తెలిపారు. వాటితో పాటు మీ వార్డులలో ఇంటి పన్ను, నల్ల పన్ను వసూళ్ళు పూర్తి చేయాలని, ఇప్పటి వరకు 49 % శాతం మాత్రమే అయిందని, మిగతా బిల్లుల వసూళ్ళు పూర్తి చేయాలనీ, మునిసిపల్ పరిదిలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి లతో పటు పలువురు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టకండి

/కామ్రేడ్ రాములు సిపిఐ నాయకులు మలిదశ ఉద్యమకారులు రామన్నపేట



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో 1952లో ఏర్పడిన పది పడకల హాస్పిటల్ ఇప్పటివరకు యాభై పడకల వరకు ఈ ప్రాంత ప్రజల కోసం వైద్యం సేవలు అందిస్తుంది.ఈ హాస్పిటల్ నిత్యం వెయ్యి మంది అవుట్ పేషెంట్లతో కిటకిటలు ఆడుతుంది. అయినా ఇక్కడ పూర్తి స్థాయి డాక్టర్లు లేక కొంతమంది డాక్టర్లతో సేవలు అందిస్తున్నారు.రామన్నపేటలో హాస్పిటల్ కు గతంలో వంద పడకల హాస్పిటల్ గా అవకాశం వచ్చినది కానీ ఇక్కడ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం ఈ హాస్పిటల్ హెల్త్ సెంటర్ గా కొనసాగుతున్నది.ప్రభుత్వాలు ఈ హాస్పిటల్ ను ఈ ప్రాంత ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడం నిరాశగా మిగిలినది.ఇప్పటికైనా గత ఆరు నెలల నుండి ఈ ప్రాంతం ప్రజలు వివిధ పార్టీల నాయకత్వం ఆధ్వర్యంలో ఇప్పటివరకు జిల్లా అధికారుల దృష్టికి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి వినత పత్రాల ద్వారా తెలియజేసినా ఇట్టి విషయాన్ని వైద్య కమిషనర్ దగ్గరికి మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దృష్టి కి కూడా వినత పత్రాల ద్వారా తెలియచేయజేశాము. అయినా ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు.ఏరియా హాస్పిటల్ ఎక్కడ మూలకు పోయిందో తెలియకపోవడం విచారకరంగా ఉందని రాములు ఒక ప్రకటనలో అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఓకే ఒక్కటి భువనగిరి పట్టణంలో ఏరియా హాస్పిటల్ మాత్రమే ఉన్నది రామన్నపేట, చౌటుప్పల,ఆలేరు ఈ మండలాలలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా కొనసాగుతున్నాయి ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈనెల 21న మెడికల్ కాలేజీ గా రీజినల్ డైరెక్టర్ ఆర్డి పరిధిలోకి వెళ్లినది.అందుకు యాదాద్రి జిల్లాలో జిల్లా హాస్పిటల్ లేదు. ప్రభుత్వ అధికారులు వైద్య అధికారులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జిల్లాకు జిల్లా దావఖాణ కావాలని దీనికి 75 సంవత్సరాల చరిత్ర కలిగిన రామన్నపేటలో హాస్పిటల్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని అధికారులు ప్రజా ప్రతినిధులు పూర్తిగా ఆలోచించి రామన్నపేటలో జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారని అన్నారు.ఈనెల డిసెంబర్ లోగా జిల్లా హాస్పిటల్ గా మార్చకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మండల ప్రజల పక్షాన నిలబడి ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలను చేస్తామని జిల్లా హాస్పిటల్ ఏర్పాటు అయ్యే వరకు పోరాటం సాగిస్తామని రేబ్బస్ రాములు డిమాండ్ చేశారు. రామన్నపేటకు వచ్చిన వైద్య సిబ్బంది వివిధ ప్రాంతాలకు డిప్యూటేషన్ గా వెళ్లడం జరిగినది అట్టి డిప్యూటేషన్లను రద్దుచేసి అధికారులు వెంటనే రామన్నపేటకు రప్పించాలని వైద్య అధికారులను కోరుతున్నామని అన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్:28సమాజంలో కుల వివక్ష అంటరానితనం పై భారత దేశ స్వాతంత్రానికి ముందే బడుగు బలహీన వర్గాల మహిళల హక్కుల కోసం జీవితాంతం కృషిచేసిన భారత ప్రథమ సామాజిక విప్లవ పితామహుడు గోప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద కాపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రుద్రవరం లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఏర్పుల రాకేష్, ఎర్పుల దామోదర్,మాచర్ల యాదగిరి, ఏర్పుల సైదులు,సాగర్ల నాగరాజు, చింతకింది అజయ్,చెల్లమల్ల మదు , చేకూరి పరమేష్ , మాచర్ల బిక్షం,ఏర్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన నాణ్యత పై హెడ్ మాస్టర్లతో ప్రత్యేక రివ్యూ నిర్వహించిన...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మధ్యాహ్న భోజన నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలి




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో చిన్న సంఘటన కూడా జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత అంశం పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన విషయంలో రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న సంఘటనల పట్ల ప్రభుత్వం తీవ్రంగా స్పందించిందని , పిల్లలకు అందించే ఆహారం నాణ్యత అంశంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ ఉండదని స్పష్టం చేసిందని అన్నారు. మన జిల్లాలో పిల్లలకు అందించే ఆహారం విషయంలో ఎట్టి పరిస్థితుల్లో చిన్న తప్పు కూడా జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఒక చిన్న సంఘటన జరిగిన విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేసే స్థాయికి సంఘటనలు జరుగుతున్నాయని ఇది అందరూ దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. పాఠశాలలో పిల్లలకు ఆహారం అందించే ముందు రైస్, పప్పు ,కూరగాయల నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు. పాఠశాలల్లో పిల్లలకు మధ్యాహ్న భోజన ఆహారం వండే దగ్గర పరిసరాలు ఎలా ఉన్నాయో గమనించి శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలల్లో ఉన్న రైస్ నాణ్యతను ఒకసారి పరిశీలించాలని, బియ్యంలో ఎక్కడైనా పురుగులు పట్టినట్లు ఉంటే వెంటనే స్టాక్ చేంజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో పిల్లలతో పాటు హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు భోజనం చేసేలా చూడాలని అన్నారు. పాఠశాలలో వచ్చే త్రాగునీటి సరఫరా నాణ్యతను సైతం పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. నల్గొండలో నీటి ట్యాంకు లో మరణించిన కోతి పడిందని అటువంటి సంఘటనలు ఎక్కడ మన దగ్గర రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేస్తూ మధ్యాహ్న భోజన నాణ్యత పెంచాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు భోజనం చేసే ముందు తప్పనిసరిగా హ్యాండ్ వాష్ చేసుకునే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా ఆవిష్కరణ



ప్రజా గొంతుక నవంబరు 28 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండవిగ్రహా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ సేవాలాల్ బంజారా సంఘం నాయకులు చందు నాయక్దేవరకొండ నియోజకవర్గం కొర్ర టాక్రియా తండా గ్రామపంచాయతీ కొర్ర కాలియా తండలో లింగా మసన్ ఆంజనేయస్వామి కంకాలి మాత విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ సేవాలాల్ బంజారా సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర చందు నాయక్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ.. లింగా మసన్ గుడి పూజారి కొర్ర బాలు నాయక్ గుడి కోసం ఎంతో శ్రమించి ఈరోజు విగ్రహ ఆవిష్కరణ జరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది ఈరోజు పెద్ద సంఖ్యలో భక్తులు విజ్ఞానవంతులు మేధావులు వచ్చి గురు స్వాముల ఆశీర్వాదం తీసుకొని వెళ్లడం జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ కు గురు స్వాముల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొర్ర భీమా నాయక్ చింతల ఆంజనేయులు సేవాలాల్ బంజారా సంఘం నాయకులు కేతావత్ మంగు నాయక్ కొర్ర లచ్చి రామ్ నాయక్ ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా పూలే ఆశయాలు కొనసాగిద్దాం



ప్రజా గొంతుక కొత్తూరు ప్రతినిధి, నవంబర్ 28:మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం పాల్గొని, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ:జ్యోతిబాపూలే కుల వివక్షకు వ్యతిరేకంగా కొట్లాడి, పేదల, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం అనూహ్య పోరాటం చేశారు.సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి, సమాన హక్కుల కోసం కృషి చేశారు.పూలే సాంఘిక సంస్కరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు.1848లో పూనాలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడంతో పాటు, వితంతువుల కోసం గృహాన్ని ఏర్పాటు చేసి, సమాజ అభ్యున్నతికి విశేష కృషి చేశారు.ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి విద్య విశ్వీకరణను ముందుకు తీసుకెళ్లారని, సమాజ అభివృద్ధికి ఈ దంపతులు చరిత్రలో నిలిచారని అన్నారు.జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తూ, స్త్రీ విద్య, కుల వివక్ష నిర్మూలన, సమాన హక్కుల సాధనకు తాము కట్టుబడి ఉన్నామని సుబ్రహ్మణ్యం తెలిపారు. పాల్గొన్నవారు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్,చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్,ఇతర ప్రముఖులు,ఈ కార్యక్రమం జ్యోతిబాపూలే ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మరింత చైతన్యాన్ని కలిగించింది.

# ఘనంగా రైతు పండగ.

ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు అభివృద్ధి ద్యేయంగా చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించేందుకు, మరియు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చేందుకు రైతు పండగ పేరిట మూడు రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా, ఈ రైతు పండగ స్థానిక సమీకృత కలెక్టరేట్ ఆవరణలో, కలెక్టర్ రాహుల్ రాజ్ చేత లాంఛనంగా ప్రారంభించబడింది,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు అభివృద్ధి ద్యేయంగా చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించేందుకు, మరియు రైతుల సంక్షేమానికిప్రాధాన్యమిచ్చేందుకు రైతు పండగ పేరిట మూడు రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా, ఈ రైతు పండగ స్థానిక సమీకృత కలెక్టరేట్ ఆవరణలో, గౌరవ కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ గారి చేత లాంఛనంగా, ప్రారంభించబడింది,ఈ సందర్భంగా, జిల్లా వ్యవసాయ అధికారి గత సంవత్సర కాలంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వివరాలను రైతులకు వివరించారు,ఈ సందర్భంగా గౌరవ కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా రైతాంగం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో విజయ వంతంగా అమలు చేయడం జరిగింది అని తెలిపారు,మెదక్ జిల్లా రైతు సంక్షేమ పథకాల విజయాల గురించి వివరించారు.రైతు భరోసా పథకంసంవత్సరం 2023–24: 263,933 రైతులకు194.54కోట్లు,రుణ మాఫీ పథకంమొత్తం: 82,294 రైతులకు ?604.21 కోట్లు మాఫీ.2వ విడత (?1 లక్ష నుండి ?1.5 లక్ష వరకు): 21,618 రైతులకు ?204.40 కోట్లు.రైతు బీమా పథకం2023 డిసెంబర్ – 2024 నవంబర్: 1,029 రైతు కుటుంబాలకు ?54 కోట్లు చెల్లింపు.4. పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ (2024)మొత్తం పంపిణీ: 5,599 క్వింటాల్స్, 60% రాయితీపై.జీలుగ: 4,017 క్వింటాల్స్.జనుము: 1,582 క్వింటాల్స్.మొత్తం సబ్సిడీ నగదు: 3,10,08,966.లబ్ధిదారులు: 11,027 రైతులు,పంట నష్ట పరిహారం2024: 957 2, 714.17 25 71,44,250 (10 ?10,000 ),వరి సన్నధాన్యం కొనుగోలు,వానాకాలం 2024: 307 మంది రైతులకు ?3,69,75,232 మద్దతు ధర ం ?79,68,800 బోనస్ చెల్లింపు,ఈ పండగ సందర్భంగా గౌరవ కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ , మెదక్ జిల్లాలోని రైతాంగం సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, ఈ పథకాలు రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తాయని, వాటి అమలులో జిల్లా వ్యవసాయ శాఖ పాటించిన కృషిని ప్రశంసించారు. ఈ విజయాలు రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అంకిత భావంతో, మరియు వారి సంక్షేమానికి చేసిన కృషిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. రైతుల అభివృద్ధి అందరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ మరియు జిల్లా ఉద్యాన శాఖ అధికారిప్రతాప్ సింగ్, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ సురేష్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కరుణాకర్ పాల్గొన్నారు.





# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం...

## డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్బంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ, మన పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 28 స్కానింగ్ కేంద్రాలు పనిచేస్, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 31 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. గత మూడు నెలలుగా జిల్లాలోని 18 స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి 67 ఫారం ఎఫ్ లను ఆడిట్ చేశామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు.అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో పాల్గొన్న ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ,స్కానింగ్ సెంటర్ల నిర్వాహాకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహాన కల్పించాలని కోరారు. లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ కమ్యూనిటీలో అధికంగా అబార్షన్లు జరుగుతున్నాయో స్టడీ చేసి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటిలో 2 నూతన స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ లను , 3 స్కానింగ్ కేంద్రాల రెన్యూవల్ కు సిఫారస్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లాస్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీరాములు, డెమో వెంకటేశ్వర్లు, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2024 కు ఎంపికైన

## ఉపాధ్యాయిని అభినందించిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2024 కు ఎంపికైన ఉపాధ్యాయిడు దూసి కౌండిన్య ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం వాణీ ఉన్నత పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు దూసి కౌండిన్య కేంద్ర ప్రభుత్వ శాస్త్ర–సాంకేతిక మంత్రిత్వ శాఖతో పాటు అనుబంధ మంత్రిత్వ శాఖలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ (ఐ.ఐ.ఎస్.ఎఫ్) –2024కు ఉపన్యాసకుడిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉపాధ్యాయున్ని అభినందించారు. ఐఐటి గౌహతిలో నవంబర్ 30 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు జరిగే ఈ ఫెస్టివల్ లో " సైన్స్ ఎ రౌండ్ అజ్" అనే అంశం పై కౌండిన్య ప్రసంగించనున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొను ఉపన్యాసకులలో దక్షిణ భారత దేశం నుండి,ప్రాతినిధ్యం వహిస్తున్న ఉపాధ్యాయుడు మన జిల్లాకు చెందిన వాడు కావడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ రైతులతో కిచ్చెన్న భేటీ

## భూములకు పరిహారం సముచితంగా ఇస్తాం


## అన్నదాతలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కే ఎల్ ఆర్ .



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్ కందుకూరు మండల రైతులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తుక్కుగూడ కార్యాలయంలో వారితో కలిసి మాటమంతీ %-% సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డారు. 300 ఫీట్ల రోడ్డు ద్వారా ఈ ప్రాంతంలో భూముల ధరలు పదిరెట్లు పెరిగి అన్నదాతలకు లాభం అవుతుందన్నారు. మెట్రో, వాటర్ లైన్లు కూడా పెద్దరోడ్డు ద్వారానే వేస్తామన్నారు కె.ఎల్.ఆర్ .పరిహారం ఇచ్చే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కొత్త చట్టం, ల్యాండ్ పూలింగ్ ద్వారా సముచిత న్యాయం చేస్తారని కిచ్చెన్న భరోసా ఇచ్చారు. ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ హబ్, స్కిల్ యూనివర్సిటీ ద్వారా కొత్త పట్టణంలో అంతర్జాతీయ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. రైతులు ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు.

# జర్నలిస్ట్ రఘుకు శుభాకాంక్షలు

# తెలిపిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"




ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్నగర్: సీనియర్ జర్నలిస్ట్ సూర్య దినపత్రిక విలేకరి జే. రాఘవేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయనకు ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే క్యాంపు,కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్కు శాలువాతో సన్మానించి, స్వీటు,తినిపించారు.ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని,ఆశీర్వదించారు.పాల్గొన్న ప్రముఖులు:మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన రెడ్డి,వైస్ చైర్మన్ బాబార్,సీనియర్ కాంగ్రెస్ నేతలు కృష్ణారెడ్డి, రఘు,మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి,ఇతర ప్రముఖులు చంద్రశేఖర్, కొత్తపేట ఉస్మాన్, నెహ్రూ నాయక్, లింగారెడ్డిగూడెం అశోక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లుఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరుగగా, రాఘవేందర్ గౌడ్కు మిత్రులు, సహచరులు, స్థానిక నేతలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి.....

## కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ 100 శాతం పూర్తి చేయాలి






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కింద నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలంలోని నాగారం పి.పి.సి,కన్నాల పి.పి.సి ,గుంజపడుగు పి.పి. సి, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ , చిల్లపల్లి ఐ .కే. పి. గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కన్నాల గుంజపడుగు గ్రామాలలోని సెంటర్ లను ఈరోజు సాయంత్రం లోపు లిఫ్ట్ చేయాలనీ, వర్షం వస్తే ఇబ్బంది అవుతుంది కాబట్టి వెంటనే పంపాలని ఆదేశించారు.రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు.మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ఉన్న సరుకులను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.మధ్యాహ్నం భోజనం కింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అగ్రికల్చర్ ఏ.డి.అంజనీ, సిబ్బంది నరేష్, పద్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే తత్వం పాఠశాల స్థాయి నుండే పెంపొందించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి: జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య రాములు అధ్యక్షతన జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు గురువారం ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ పాఠశాల డైరెక్టర్ లయన్ రాజిరెడ్డి ఈ సంబరాలను ప్రారంభిస్తూ వరంగల్ త్రినగరికి నిట్ వరంగల్ తలమానికం అందులో పని చేసే ఆచార్యుల ద్వారా పాఠశాల స్థాయి నుండే పరిశోధన చేసే బీజాలు పడేలా విద్యార్థులు అంది వచ్చే అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో భాగంగా నిట్ ఆచార్యులు ఆంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు మనది శాస్త్ర సాంకేతిక రంగాల యుగం హేతువుతో ఆలోచించి సైన్స్ పద్ధతిలో జీవించినప్పుడే అద్భుతాలు సృష్టించగలం అన్నారు. మరో వక్త నిట్ ఆచార్యులు రవికుమార్ మాట్లాడుతు క్రీడలు మానసిక ప్రశాంతతకు, జట్టు భావనను పెంపొందించి రోజువారి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతాయన్నారు. ఆచార్య రాములు డార్విన్ పరిణామ సిద్ధాంతం సామాజిక అభివృద్ధిలో మూఢనమ్మకాల నిర్మూలనలో ఎలా దోహదపడుతుందో తెలియజేశారు. జిల్లాలోని 14 మండలాల నుండి 143 మంది విద్యార్థులు పాల్గొనగా తెలుగు మీడియం విభాగంలో ఫాతిమా బాలికొన్నత పాఠశాల కాజీపేట, ప్రభుత్వ పాఠశాల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచర, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల బాయ్స్ వర్ధన్నపేట, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లు ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు అదిలాబాదులో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి సంధానకర్తగా వ్యవహరించగా, ధర్మ ప్రకాష్, కుమారస్వామి, దయాకర్, వేణులు క్విజ్ మాస్టర్లుగా వ్యవహరించారు. నాయకులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, కుమారస్వామి, అశోక్, బిక్షపతి, వందనలు వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# షాద్ నగర్‌లో ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

## ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోషాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నేడు వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ:మానవ శరీరంలో నరాల ప్రాధాన్యత ఎంతో విశిష్టమైందని, నరాల సంబంధిత సమస్యలను గుర్తించడం మరియు చికిత్స చేయడం కష్టతరమని పేర్కొన్నారు.నరాల వ్యాధులతో బాధపడుతున్న వారు హైదరాబాదుకు వెళ్లే అవసరం ఇకపై ఉండదని, షాద్ నగర్‌లోనే ప్రత్యేకమైన న్యూరో చికిత్సలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ హాస్పిటల్ ప్రారంభం షాద్ నగర్ ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడానికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్,కౌన్సిలర్ బచ్చలి నరసింహహాస్పిటల్ యాజమాన్యంఇతర స్థానిక నాయకులు మరియు ప్రజలు,ఆదిత్య న్యూరో హాస్పిటల్‌లో న్యూరాలజీ, న్యూరో సర్జరీ, నరాల సమస్యల దివ్య చికిత్సలు అందుబాటులో ఉంటాయి.పట్టణ వాసులు ఈ హాస్పిటల్ ప్రారంభానికి హర్షం వ్యక్తం చేస్తూ, ఇది స్థానిక ఆరోగ్య వ్యవస్థను మరింత బలపరుస్తుందని అభిప్రాయపడ్డారు.





# బడుగులకు విద్యానేర్పిన ఆశజ్యోతి, అణగారిన వర్గాల అక్షర దీపం మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి

## పాలడుగు నాగార్జును- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్:28 బడుగులకు విద్య నేర్పిన ఆశాజ్యోతిఅణగారిన వర్గాల అక్షర దీపం మహాత్మా జ్యోతి బాపూలే అని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు. ఈరోజు మర్రిగూడ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ భారతదేశం మనువాద చీకటి రాజ్యాంగంలో అణగారిన వర్గాలకు వెలుగుల బాటలు వేసిన గొప్ప సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే, ఈ దేశంలో బ్రాహ్మణ మనుస్మృతి స్త్రీలను దళితులను బహుజనులను బానిసలుగా చేసి, అక్షరానికి, ఆస్తికి, అనేక వివక్షలకు గురి చేసిన మనువాద మనుస్మృతిపై తిరుగుబాటు చేసి గెలిచిన గొప్ప త్యాగ శీలుడు, పకృతిలో సగమైన స్త్రీని బానిసగా చేసిన బ్రాహ్మణ బానిసత్వం నుండి విముక్తి కై ఈ దేశంలో స్త్రీకి మొదటగా చదువు నేర్పాలని అది తన ఇంటి నుండే ప్రారంభం కావాలని మొదటగా తన సతి అయిన అమ్మ సావిత్రిబాయి పూలే గారికి చదువు నేర్పి ఆమె ద్వారా భారత సమాజంలోని చీకటి గృహ నిర్బంధంలో ఉన్నటువంటి అన్ని వర్గాల స్త్రీలకు చదువు నేర్పి, బ్రాహ్మణ వర్గాల నుండి అనేక ఇబ్బందులు ఎదురైనా వారు ఎంచుకున్న మార్గాన్ని చేరుకున్నారని అన్నారు. ఈ దేశ మనవాద గోడలను కూల్చి నూతన సమాజానికి పునాదులు వేసిన మహాత్మ పూలే ని, అమ్మ సావిత్రి గారిని ఈ సమాజం ఎప్పటికీ మర్చిపోదాని తెలిపారు. అనేక సంవత్సరాల క్రితం చైతన్యం వైపు నడిపిన పూలే దంపతుల మార్గాన్ని ఈ దేశ దళిత బహుజనులు ఇప్పటికీ చేరుకోలేకపోయారని అన్నారు నూటికి 50% ఉన్నటువంటి బహుజనులు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కొరకు పోరాటం చేయవలసి ఉంది, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే గారు చూపిన మార్గాన్ని ముందుకు తీసుకుపోవడానికి బహుజనుల అన్ని రకాల పోరాటాలకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండా శ్రీశైలం నాంపల్లి చంద్రమౌళి ఎర్పుల యాదయ్య సాలూవోజు రామలింగాచారీ రాధాకృష్ణ మాజీ సర్పంచ్ ముత్యాలు యస్ కృష్ణయ్య కె అంజయ్య లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఆదుకుంటున్న సమిష్టి సేవా సమితి

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్‌నవ మాసాలు మోసి కన్న బాధలు పడి సాదుకున్న కొడుకు కళ్ళ ముందు కిడ్నీలలో రాళ్లు వచ్చి ఎర్ర శేఖర్ నెలరోజులు హాస్పిటల్ లో చేరి చికిత్స తీసుకుంటూ ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ పరిస్థితులు చూసి మేము కూడా మీ కొడుకులమే,మేము మిమ్మల్ని సాధగలము అంటూ 350 మంది సమిష్టి సేవా సభ్యుల సహాయంతో కొడుకును కోల్పోయి బాధపడుతున్న తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ మేము ఉన్నాము. అంటూ 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర వస్తువులు అందజేసిన సమిష్టి సేవా సమితి. మాకు సహాయం చేద్దామని దూరం నుండి వచ్చిన గ్రామీణ వైద్యులు రాజుకు శేఖర్ కుటింబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిమ్మల నాగరాజు కాసుల బాధ నరసింహ నల్లవోలు యాదయ్య లింగయ్య లక్ష్మణ్ ఎర్ర నాగేష్ తదితరులు పాల్గొన్నారు.




# దామరచర్ల గురుకులంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్: 28నల్లగొండ జిల్లా దామరచర్ల గురుకులంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.కిచెన్ బాగోలేకపోవడం తో ప్రిన్సిపాల్ పై ఆగ్రహం...ప్రతీ రోజు వంట చేసే ముందు స్టోర్ రూమ్, కిచెన్ ఫోటోలు తీసి పరిశీలించాలని ఆదేశం... కమిటీ సభ్యులు తిన్నాకే ఆహారాన్ని పిల్లలకు పెట్టాలని ఆదేశం...విద్యార్థులతో మాట్లాడి మంచి ఆహారం తీసుకోవాలి,మంచిగా చదువుకొవాలని సూచన...పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.అన్నారు



# ఓల్డ్ హైవే రోడ్డు విస్తరణలో ప్రత్యేకమైన కృషి

## కాంట్రాక్టర్ మోహన్ రెడ్డికి శాలువతో సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ పట్టణంలోని ఓల్డ్ హైవే రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్ మోహన్ రెడ్డి గారిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో, అనుకున్న గడువులో పూర్తిచేయడంతో ప్రజలకు అనేక సౌకర్యాలు కలిగాయని అన్నారు.ప్రజల అభిరుచులకు అనుగుణంగా ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం జరగడం విశేషమని ప్రశంసించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, కాంట్రాక్టర్ మోహన్ రెడ్డిని శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించారు.ఆయన కృషిని గుర్తించి స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.పాల్గొన్న ప్రముఖులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, బాలరాజు గౌడ్, రఘు,జగదీశ్వరప్ప,నాయకులు కేకే కృష్ణ, జితేందర్ రెడ్డి, అక్రమ్ తదితరులు,ఈ కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వం అభివృద్ధి పనుల పట్ల కట్టుబాటు ఎంతగా ఉందో తెలిపే ఉదాహరణగా నిలిచింది.



# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 28 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన వంశీకృష్ణ రెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఆయురారోగ్యాలతో ఆ భగవంతుడు ఉండే విధంగా ఆశీర్వదించాలని కోరుకుంటూ అదేవిధంగా రాజకీయంగా మరియు ప్రజల్లో ఇప్పటికే ఎప్పుడూ నా వాళ్లే అంటూ నిత్యం ప్రజల్లో తిరుగుతున్నటువంటి జననేతకు ఇలాగే మీ రాజకీయ జీవితం కొనసాగాలని మరింత ఆ భగవంతుని ఆశీస్సులతో ముందుకు కొనసాగుతూ పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు



# దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. ఎమ్మెల్యే సునీత రెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 28: మెదక్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిరి సునీత లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంనిర్వహించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

# ఇప్పలపల్లి శేఖర్ రెడ్డి ఆత్మకు నివాళులర్పించిన

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ప్రజా గొంతుక,/ రంగారెడ్డి జిల్లా బ్యూరోఇప్పలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ రైస్ మిల్ యజమాని శేఖర్ రెడ్డి వారి దశదినకర్మ కార్యక్రమం పట్టణంలోని ఆయన రైస్ మిల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పాల్గొని శేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.శేఖర్ రెడ్డి వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా కుమారుడు మహిపాల్ రెడ్డికి ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో మద్దతుగా ఉంటామని తెలియజేశారు.శేఖర్ రెడ్డి వారి సేవలు స్థానిక ప్రజలకు మరిచిపోలేనివని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు,మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డిఅడ్వకేట్ మనోహర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్ తదితరులు,ఈ కార్యక్రమం శేఖర్ రెడ్డి,కుటుంబ సభ్యులకు ఆధ్యాత్మిక మరియు సామాజిక ప్రోత్సాహాన్ని అందించింది.

# వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి

## పన్నెండు వేయిలు జీవనభృతి చెల్లించాలి



ప్రజా గొంతుక నవంబర్ 28 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిఅశ్వారావుపేట మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంఘం అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఏ ఐ పీ కే ఎం ఎస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాసిల్దార్ కు. వ్యవసాయ కార్మికుల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు జీవనభృతి కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేయాలని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం మంజూరు చేయాలని,ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు కేటాయించాలని,వృద్ధులైన వారికి వృద్ధాప్య పెన్షన్ అందజేయాలని,తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని,పోడు రైతుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని.మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి వద్ద గిరిజనులు ఇతర పేదలు ఇంటి స్థలాల సమస్యని వెంటనే పరిష్కరించాలని సంబంధిత ప్రభుత్వ అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కంగాల కల్లయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు,ప్రగతిశీల యువజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బాడిస లక్ష్మణరావు,కుంజా అర్జున్ మరియు పార్టీ మండల కమిటీ సభ్యులు గొంది లక్ష్మి,కంగాల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి లో సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయండి.తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మంత్రి తుమ్మల కు ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు వినతి భద్రాచలం లో సమీకృత మార్కెట్ సముదాయం ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు కోరారు.ఈ మేరకు ఎంఎల్ఏ మంత్రి నీ కలిసి వినతి వినతి సమర్పించారు. నేను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తక్షణ ఆవశ్యకత గురించి దృష్టి సారిస్తున్నాను.భద్రాచలం వద్ద ఉన్న భద్రాచలం పెద్ద వ్యవసాయ సమాజానికి నిలయం మరియు వ్యవసాయ ఉత్పత్తికి తోడ్పడటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.ఏది ఏమైనప్పటికీ, సక్రమమైన సమీకృత మార్కెట్ లేకపోవటం వలన రైతులకు సరిపోని నిల్వ సౌకర్యాలు,అసమర్థమైన మార్కెటింగ్ విధానాలు మరియు పరిమిత రవాణా ఎంపికలు వంటి ముఖ్యమైన సవాళ్లను సృష్టించింది. ఈ సమస్యల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిల్వ చేయడానికి సరైన మౌలిక సదుపాయాలు, సమర్థవంతమైన ధరల యంత్రాంగాలతో కూడిన సమీకృత మార్కెట్‌ను ఏర్పాటు చేయడం రైతులకు అపారమైన ప్రయోజనాలను అందిస్తుంది.

# గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

## కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ఏబీవీపీ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ ఐ ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు వారు మృత్యుని జయించి బతికారు ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది మద్యానికి మంత్రి ఉండగానే విద్యకు మంత్రి లేడు ఈ ప్రభుత్వం విద్యార్థుల కోసం అసలు పట్టించుకోవడం లేదు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు ఎక్కడైనా ఏమైనా సంఘటన అధికారులు అస్సలు స్పందించడం లేదు అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, జోనల్ ఇంచార్జ్ దినేష్, నాయకులు ముమ్మడి అరవింద్, శివకుమార్, మణికంఠ, ఉదయ్ కిరణ్, శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సమస్యలను తక్షణమే ఆమోదించాలి

## /డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు.




ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో విజయవంతంగా ప్రారంభమైన కరీంనగర్ వేములవాడ మహాపాదయాత్ర . వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఉద్యమకారు మొక్కులు చెల్లింపుతో పాదయాత్రముగిసింది.మహా పాదయాత్రలో అధికంగా పాల్గొన్న భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు, నాయకురాల్లు కార్యకర్తలు పాల్గొని అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కరీంనగర్ నడిబొడ్డున అమరవీరుల స్తూపం వద్ద ఉదయం 10:00 నుండి పెద్ద సందడి ప్రారంభమైంది. ఉద్యమకారులంతా పోటెత్తి అమరవీరుల స్తూపం వద్దకు అంచలంచలుగా చేరుకున్నారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం తక్షణమే ఉన్నత స్థాయి కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని సర్వత్ర ఉద్యమకారులు నినదించారు.250 గజాల ఇల్లు స్థలం, 25 వేల రూపాయల పెన్షన్, హెల్త్ కార్డులు.ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించిన కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వృద్ధ కళాకారులకు పెన్షన్ ఆరోగ్య సౌకర్యాలతోలతోపాటు ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరవం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పని చేస్తున్నదని, ఉద్యమకారుల ఆపద్బంధు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల ముఖ్యమంత్రికి ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని ఉత్తరం రాయడం అభినందనీయమని ఉద్యమకారులంతా అభిప్రాయపడ్డారు. కొదురుపాక వరకు పాదయాత్ర చేసి రాత్రి బస కొదురుపాక లోనే చేసి,ఉదయం 10 గంటలకు బయలుదేరి మధ్యలో భోజనాల అనంతరం ఉద్యమకారుల సదస్సు నిర్వహించి, అనంతరం పాదయాత్ర రాజ రాజేశ్వర ఆలయ సమీపాన, తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ముగింపు సభ నిర్వహించి మొక్కులు చెల్లించడం జరిగింది.ఈ పాదయాత్రకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి వలిగొండ, రామన్నపేట, చౌటుప్పల్, పోచంపల్లి, బీబీనగర్, ఆలేర్, గుండాల, మోత్కూర్, ఆత్మకూర్, మండలాల నుండి అధిక సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.బతుకమ్మలు, డోల్ మరియు మహిళల నృత్యాలతో సాగుతున్న ప్రదర్శనకు యాదాద్రి భువనగిరి జిల్లా అగ్ర భాగాన ఉమ్మడి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తమ్మడి పద్మారావు, రాష్ట్ర కోకన్వీనర్ శీలం స్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి ధరావత్ చంద్రబాను నాయక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరాచారి,సోమారం శంకర్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎస్ కే చాంద్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు చెరుపల్లి సిద్దులు, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం, జిల్లా నాయకులు బత్తిని రవి, వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాసగౌడ్, కొండూరు సత్తయ్య వలిగొండ మండల కోశాధికారి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య,కదిరేని స్వామి జిల్లా కార్యదర్శి, బత్తిని సహదేవ్ జిల్లా నాయకులు, శ్రీనివాస చారి మండల ముఖ్య నాయకులు, శీలం ఇందిర, బొల్లెపల్లి అంజమ్మ తదితరులు పాల్గొని మహా పాద యాత్రను విజయవంతం చేశారు.

# కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగు

## దీక్ష ను జయప్రదం చేయండి

### మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లును తక్షణమే ఇవ్వాలి




ప్రజా గొంతుక నవంబర్ 28 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి మండలంలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ మండల కార్యదర్శి బుగ్గ వెంకట నరసమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మండల విద్యాశాఖ అధికారి సిసిఓ శ్రీనుకు మెమొరండం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.మధ్యాహ్న భోజన కార్మికులు అర్ధాకాలితో మధ్యాహ్న భోజన పథకాన్ని నడిపిస్తున్నారని కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని నెలలు గడుస్తున్న పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో కార్మికులు అవస్థలు పడుతున్నారని అన్నారు.పెరిగిన నిత్యవసర ధరలు,గుడ్ల రేటులతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోడిగుడ్లు,వంటగ్యాస్,వంట పాత్రలు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.క్వాలిటీతో కూడిన చీరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.డిసెంబర్ 16 17న జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగే 48 గంటల దీక్షను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తేజవత్ క్రాంతి,సంగం అంజమ్మ, పద్దం తిరుపతమ్మ,పోట్టా కృష్ణవేణి,ఒంటెద్దుల పద్మ,డి రాజేశ్వరి,కారం రాములమ్మ,డి పుల్లమ్మ, కేసరి భద్రమ్మ,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# 46 వ డివిజన్లో పుట్టినరోజు వేడుకలకు హాజరైన

## కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్




ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి: గురువారం రోజు మడికొండ 46వ డివిజన్లోని ఎస్సీ బీసీ కాలనీకి చెందిన వక్కల నిరీక్షణ-మనోహర్ దంపతుల రెండో కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకకు 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ వస్కుల శంకర్ హాజరై కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజ్, బిజెపి నాయకులు పొన్నగంటి వెంకట్రావు,గడ్డం మహేందర్,బరిగేలా ఫినాకర్,మాదాసు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే



భువనగిరి నవంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా అన్నారు ఆయన గురువారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు

# ఘనంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాగొంతుక,చౌడాపూర్: చౌడాపూర్ మండల కేంద్రంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నటువంటి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను చౌడాపూర్ మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,వెంకటయ్య గౌడ్,యాదయ్య,నిల్యా నాయక్. చిన్నయ్య,చంటి యాదయ్య,బుచ్చయ్య,గోపాల్, మణికంఠ,జంగయ్య,శరత్ కుమార్,కేశవులు,యాదయ్య మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన..

## సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నటువంటి పథకాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేవా అని నిత్యం ప్రజల్లో ఉంటూ దాదాపుగా అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో సర్వే చేసుకుంటూ మన పెద్దపల్లి జిల్లా ను అభివృద్ధి పథకంలో ముందుకు నడుపుతూ, మరియు ఈ మధ్యకాలంలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 15 లక్షల రూపాయలు పెట్టి నిరుపేద ప్రజలకు కంటి ఆపరేషన్ మరియు ఇతర వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రి నిత్యం సందర్శిస్తున్నటువంటి మన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి ఓదెల మండల సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# సంవత్సరికం హాజరైన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:వరంగల్ కాశిబుగ్గ ఎల్బి నగర్ లోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటల రాజు గారి తల్లి సంవత్సరికమాస కార్యక్రమం లో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు మరియు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు తత్తెర లక్ష్మణ్,జన్ను రవి మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చండి చౌరస్తా వద్ద డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 28 :మెదక్ జిల్లా. శివంపేట మండలం, చండి చౌరస్తా వద్ద పోలీసులు డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో చండి చౌరస్తా వద్ద డ్రింక్ అండ్ డ్రైవ్ లో వాహనాలు తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ప్రయాణికులను తనిఖీ చేయడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురు పై కేసులు నమోదు చేసినట్లు శివంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

# ములకలపల్లి మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ప్రజా గొంతుక నవంబర్ 28 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. గురువారం నాడు ములకలపల్లి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా పూసుగూడెం గ్రామంలో బాణోత్ రాంబాబు-రమాదేవి దంపతుల కుమార్తె చెవుల కుట్టు వేడుక మరియు కుమారుడి పంచ కట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం ములకలపల్లి మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి ప్రమాదవశాత్తు గాయపడగా వారి స్వగృహంలో పరామర్శించారు. అనంతరం ముత్యాలంపాడు గ్రామంలో కుంజ వెంకటేష్ గారి కుమార్తె ఇటీవలే మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు,గంగవరపు సుధాకర్,తాండ్ర రాంబాబు,భూక్యా ధర్మ,పుష్పాల చందర్ రావు, సడియం అశోక్,సున్నం సత్యనారాయణ,బొర్రా సుధాకర్,దేవబక్తిని చిట్టి బాబు,తదితరులు పాల్గొన్నారు.

# వందలాది మంది చిరు వ్యాపారుల పరిస్థితి ఆగమ్య గోచరం



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను భారతీయ జనతా పార్టీ నాయకులు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వలన చిరు వ్యాపారాలు కోల్పోయే బాధితులు సందర్శించడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం అసంపూర్తిగా మిగిలినది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో అటకెక్కింది. సంవత్సరం నుండి ఎలాంటి నిధులు తేలేక చౌటుప్పల్ లోని అధికార పార్టీ నాయకులు అలసత్వం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వల్ల చౌటుప్పల అభివృద్ధి 10 పది సంవత్సరాలు వెనుకబడిపోయినది సంవత్సర కాలంగా రేవంత్ ప్రభుత్వం చౌటుప్పల్ కు ఏకాన నిధులు కేటాయించలేదు. చౌటుప్పల్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న సందర్భంలో రోడ్డుకు ఇరువైపున ఉన్న వందలాది చిరు వ్యాపారుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైనది కూరగాయ వ్యాపారులకు ఏ విధంగా కేటాయించనారో చిరు వ్యాపారులకు తక్షణం ఆ స్థలాన్ని కేటాయించాలి లేనిచో వందలాది కుటుంబాలు?? వీధిన పడే పరిస్థితి ఏర్పడుతుంది కనుక త్వరితగతిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి కూరగాయల మరియు వీధి వ్యాపారులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకుని మల్లేష్ యాదవ్ పోలోజు శ్రీధర్ బాబు దాసోజు బిక్షమాచారి కట్ట కృష్ణ ఉడుగు యాదయ్య గౌడ్ ఊడుగు వెంకటేశం కాసుల వెంకటేశం పబ్బు వంశీ పుష్కాగుల నాగరాజు ఎల్లంకి పాండు మారగొని గణేష్ కానుగు శేఖర్ ఓరగంటి భాను ప్రకాష్ కొండూరు దుర్గయ్య గోశిక నరహరి బాతరాజు లింగస్వామి చిరు వ్యాపారులు బోదుల యాదగిరి నూనె నర్సమ్మ శ్యామల రాజేశ్వరి మాస సుధాకర్ పాలకూరల అం డాలు పందారపు పుష్పమ్మ ఎడ్ల మంజుల బోయ పాపమ్మ మామిళ్ళ యాదయ్య కే వినయ్ కుమార్ బోయ అందాలు కే నరసింహ తదితరులు పాల్గొన్నారు

# మాలల సింహగర్జనకు తరలి వెళ్తున్న కార్యకర్తలు

## /మాల మహానాడు రాష్ట్ర నాయకులు చేపూరి నరసింహ తెలిపారు.



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో నరసింహ మాట్లాడుతూ తన వంతు జాతికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి నల్లగొండ మాల మహానాడు కార్యకర్తలకు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జాతీయ రహదారి పక్కన విలేజ్ ఆహారం ఎదురుగా మైదాన ప్రాంతంలో ఆహారపు పొట్లాలు వాటర్ బాటిల్స్ అందిస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధమని తెలిపారు. 341 ఆర్టికల్ రద్దు చేసే అధికారం సుప్రీంకోర్టు లేదని పార్లమెంటు ఉభయ సభలో చట్టం చేసిన తర్వాత జనాభా ప్రాతిపదికన, జనగణన చేసిన తర్వాతనే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మాలలపై జరుగుతున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి మాలల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సభ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు లక్షలాదిగా తరలి వచ్చి మాలల సింహ గర్జనను విజయవంతం చేసి రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగించాలని పిలుపునిచ్చారు. వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మాలలు ఏకతాటిపై వచ్చారని తెలిపారు. సింహ గర్జన తో హైదరాబాద్ నీలిమయం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎడ్ల లింగస్వామి, యనమల్ల నాగరాజు, ఆవుల గణేష్, కట్టా శంకర్, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్, వల్లబోతు భాస్కర్, సాతిరి సత్యం, సుంకరి హరినాథ్ తదితరులు ఉన్నారు

# మాట ఇచ్చాం,చేసి చూపిస్తాం.

## అన్ని వర్గాల అభివృదే ప్రధాన లక్ష్యం.

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్




శేరిలింగంపల్లి ప్రతినిది నవంబర్ 28 (ప్రజాగొంతుక) : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్యా,ఉపాధి,రాజకీయ కుల సర్వే,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొని కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని,సమగ్ర ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని,సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు,అలాగే సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని,సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని,ఏవైనా సందేహాలు ఉంటే జిహెచ్ఎంసీ అధికారులు లేదా కమిషనర్ సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.

# మియాపూర్ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం :

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి ప్రతినిది నవంబర్ 28 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్ లో తలెత్తినటువంటి డ్రైనేజీ సమస్యను జలమండలి డీజీఎం వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో తలెత్తిన డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అదేవిధంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, డివిజన్ గా తీర్చిదిద్దుతామని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సునీత గారు,వర్క్ ఇన్స్పెక్టర్ లింగయ్య,స్థానిక నాయకులు మహేందర్ ముదిరాజ్, రామచంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, సాయి గౌడ్, సతీష్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి రైతుల సంక్షేమానికి ఎన్నో నిధులు కేటాయించింది మరియు దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా రైతులకు ఒకేసారి రూపాయలు రెండు లక్షల వరకు పంట రుణమాఫీ చేసింది పెద్దపల్లి జిల్లాలో మూడు విడుదలవారీగా 379 కోట్లు మాఫీ చేసింది మరియు ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్నవరి రకాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తుంది కేవలం ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లో డబ్బులు చెల్లిస్తుంది అందువల్ల పెద్దపల్లి జిల్లాలోని రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు అలాగే రైతు పండుగలో పాల్గొంటున్నారు పెద్దపల్లి జిల్లా యొక్క రైతుల అభిప్రాయాలు వారి మాటల్లో రైతుల పండుగ అమిస్తాపూర్ మహబూబ్నగర్ జిల్లాలో నవంబర్ 28 నుండి 30 నవంబర్ వరకు 28, 29 మరియు 30 తేదీలలో వ్యవసాయ ప్రదర్శనలు అధునాతన పనిముట్లు మరియు విత్తనాల ప్రదర్శన, 30వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతు పండుగ మహాసభ. రైతుల పండుగ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా రైతాంగానికి ఆహ్వానం తెలియజేస్తున్నాం.



నా పేరు దొండేటి రమాకాంత్ రెడ్డి గుంటూరు పల్లి పాలకుర్తి మండలం పెద్దపల్లి జిల్లా నేను ఏడెకరాలలో %మీఖ%-1224 సాగు చేశాను 170 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. దీనికి గాను 85000 బోనస్ నాకు వచ్చింది ఇది నిజంగా సంతోషించిదగ్గ విషయం. కౌలు రైతుల గురించి ఆలోచించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



నేను రెండు ఎకరాల్లో బిపిటి 5204 సన్నారకం సాగు చేశాను సన్నరాగం సాగు చేసేటప్పుడు దిగుబడి తక్కువ వస్తుందని బాధపడ్డాము కానీ నాకు వ్యవసాయ అధికారుల సూచనతో 52 క్వింటాళ్ల దిగుబడి రెండెకరాలకు వచ్చింది. 52 క్వింటాళ్లకి మద్దతు ధరతో పాటు 26 వేల బోనస్ కూడా లభించింది నాకు చాలా సంతోషంగా ఉంది సీఎం రేవంత్ రెడ్డి కి మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు కి శ్రీధర్ బాబు కి అలాగే మా శాసనసభ్యులు విజయ రమణారావు కి మా రైతులకు పొందరి పక్షాన అందరి పక్షాన కృతజ్ఞతలు. హనుమండ్ల శ్రీలత, రామునిపల్లి



నా పేరు శ్రీనివాస్ రెడ్డి నేను నా సొంతంగా ఐదు ఎకరాల్లో ఇంకొక నాలుగు ఎకరాలు కౌలు తీసుకొని సన్న రకాలు సాగు చేశాను నాకు 253 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది దానికి మద్దతు ధరతో పాటు బోనస్ లక్ష ఇరవై ఆరు వేలు వచ్చింది నాకు రైతు భరోసా కేవలం 5 ఎకరాలకి సహాయం అందేది. ఇప్పుడు నేను కౌలు చేసిన నాలుగ ఎకరాలకు కూడా బోనస్ అందుకోవడం సంతోషంగా ఉంది రాష్ట్ర ప్రభుత్వానికి నా నిండు కృతజ్ఞతలు. శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపల్లి,ఓదెల మండలం

## పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సామాజికవేత్త పోతుల రాములు యాదవ్




### ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా,బచ్చన్నపేటమండలం,పోచన్నపేటగ్రామంలో నిరుపేదలను ఆపదలో ఆదుకుంటాఅని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ,సామాజికవేత్త పోతుల రాముల యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం అయినా దాత్రపు నరసయ్య సుగుణమ్మ కుటుంబానికి 25 కిలోల బియ్యం ఇటీవల మృతి చెందిన బోహిని అంజయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యాన్ని నింపి ఏ ఆపద వచ్చిన సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా కోక్కలకొండ బాబు ,బుడిగ రామచంద్రం ,రేణిగుంట సత్యనారాయణ ,శ్రీపతి అనిల్ కుమార్, నిల పాపయ్య, దొమ్మాట వెంకటేశం, వస్పరి నరసింహులు ,మంత్రి సత్తయ్య, బోయిని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# “రైతు పండుగ మహాసభను విజయవంతం చేద్దాం”

## చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న




ప్రజా గొంతుక జనగామ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండగ సందర్భంగా కాంగ్రెస్ పాలన ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా రైతు సోదర సోదరీమణులకు శుభాభినందనలు అని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న అన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుల శ్రేయస్సు కొరకు పనిచేస్తుందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్నిటినీ అమలుచేస్తున్నామన్నారు.ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500/- చొప్పున బోనస్ ను రైతుల ఖాతాలో జమచేసిందని తెలిపారు.ఇదివరకే రైతు రుణమాఫీ చేశామని, ఇంకా వివిధ కారణాలతో రుణమాఫీ కాకుండా మిగిలిన 3 లక్షల మంది అర్హులైన రైతులను ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిందని వారికి కూడా త్వరలో రుణమాఫీ చేస్తుందని తెలిపారు.అలాగే రైతు పంటకు పెట్టుబడి సాయంగా రైతుభరోసా ను కూడా ఈ సంక్రాంతి పండుగ వరకు రైతుల ఖాతాల్లో జమచేస్తారని తెలిపారు. ఇవన్నీ రైతుల సంక్షేమం కోసం చేసినవే అని ఇంకా ముందు ముందు రైతుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 28 నుండి 30 వరకు రైతు పండగ అనే కార్యక్రమం చేపట్టిందని ఈ నెల 30 నా మహబూబ్ నగర్ లో భారీ రైతు బహిరంగసభఉందనితెలియజేశారు.ప్రభుత్వం పట్ల రైతులు సంతోషంగా ఉన్నారని , ప్రభుత్వ నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి మరియు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు కి, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి మా తరపున రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.